www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

సంపుటి - 2 సంచిక -154 గురువారం15 ఆగష్టు 2024 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -6 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,70306545

# మా పోటీ ... ప్రపంచంతోనే...

## కోకాపేటలో కాగ్నిజెంట్ కొత్త క్యాంపస్‌ను ప్రారంభించిన సీఎం

- ఎందుకంటే నా వద్ద హైదరాబాద్ ఉంది: రేవంత్ రెడ్డి
- హైదరాబాద్‌లో తాము నాలుగో నగరాన్ని నిర్మిస్తున్నామని వెల్లడి
- కుతుబ్ షా నుంచి చంద్రబాబు వరకు హైదరాబాద్ విషయంలో రాజీపడలేదని వ్యాఖ్య
- ఏపీలో ప్రభుత్వం మారగానే హైదరాబాద్ నుంచి పెట్టుబడులు తరలిపోతాయన్నారని వెల్లడి
- పక్క రాష్ట్రాలతో తమకు పోటీ లేదన్న రేవంత్ రెడ్డి

2లో.



# కొత్త ఎంఎల్‌సిల నియామకాలను ఆపలేం

- ఎంఎల్‌సిల నియామకంలో హైకోర్టు ఉత్తర్వులపై సుప్రీంకోర్టు స్టే
- కొత్తగా ఎంఎల్‌సిలను నియమించకుండా గవర్నర్, ప్రభుత్వ అధికారాలను అడ్డుకోలేం
- బిఆర్‌ఎస్ నేతలు దాసోజు శ్రవణ్, కుర్ర సత్యనారాయణ పిటిషన్‌పై సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు



మిగతా 2లో.

**హైదరాబాద్,ఆగస్ట్ 14,ప్రజావినికిడి:** గవర్నర్ కోటా ఎంఎల్‌సిల నియామకం కేసులో తెలంగాణ ప్రభుత్వానికి బుధవారం సుప్రీంకోర్టులో ఊరట లభించింది. గవర్నర్ కోటా ఎంఎల్‌సిల నియామకంలో సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. తెలంగాణ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలపై సుప్రీం కోర్టు స్టే విధించింది. దీంతో తెలంగాణ ప్రభుత్వానికి పెద్ద రిలీఫ్ దక్కినట్లయింది. తదుపరి ఆదేశాలు వచ్చేంత వరకూ స్టే అమలులో ఉంటుందని జస్టిస్ విక్రమ్‌నాథ్ నేతృత్వంలోని ధర్మాసనం వెల్లడించింది. గత ప్రభుత్వం నియమించిన తమను కాదని కొత్త ప్రభుత్వం ఎంఎల్‌సిలను నియామకం చేప ట్టడంపై బిఆర్‌ఎస్ నేతలు దాసోజు శ్రావణ్, కుర్ర సత్యనారాయణ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. కొత్త ఎంఎల్‌సిల నియామకాన్ని నిలుపు దల చేయాలని పిటిషన్‌లో కోరారు. కొత్త ఎంఎల్‌సిలను నియమించకుండా స్టే విధించాలని కోరారు. అయితే స్టే ఇచ్చేందుకు ధర్మాసనం నిరాకరి ంచింది. కొత్తగా ఎంఎల్‌సిలను నియమించకుండా స్టేటస్ కో విధించాలని పిటిషనర్ తరపు న్యాయవాది కపిల్ సిబల్ కోర్టును అభ్యర్థించారు.**మిగతాది 2లో...**

# కాంగ్రెస్ పాలనలో పల్లెలు, పట్టణాలు కంపు కొడుతున్నాయి

- తెలంగాణ పల్లెల్లో పాలన పడకేసిందన్న కేటీఆర్
- పట్టణాల్లోనూ పరిస్థితి దారుణంగా ఉందన్న కేటీఆర్
- ప్రభుత్వాల నుంచి నిధులు నిలిచిపోవడంతో పంచాయతీలు సంక్షోభంలో ఉన్నాయన్న కేటీఆర్



**హైదరాబాద్,ఆగస్ట్ 14,ప్రజావినికిడి:** తెలంగాణ పల్లెల్లో పాలన పడకేసిందని, పట్టణాల్లోనూ పరిస్థితి దారుణంగా తయారైందని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ పాలనలో పట్టణాలు, పల్లెలు కంపు కొడుతున్నాయన్నారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. పంచాయతీలకు, మున్సిపాలిటీలకు ప్రభుత్వం నిధులు ఇవ్వకపోవడంతో గ్రామాలు, పట్టణాల్లో పరిస్థితి దారుణంగా ఉందని పత్రికల్లో వచ్చిన కథనాలను ట్వీట్‌లో పొందుపరిచారు. ప్రజాపాలన అంటే ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడటమేనా? అని ప్రశ్నించారు.అటు కేంద్రం నుంచి, ఇటు రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులు నిలిచిపోవడంతో పంచాయతీలు తీవ్ర సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నాయన్నారు. పాత పనులకు ఎనిమిది నెలలైనా బిల్లులు చెల్లించకపోవడంతో అప్పుల ఊబిలో కూరుకుపోయిన తాజా మాజీ సర్పంచ్ ల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందన్నారు. పారిశుద్ధ్యం, డ్రైనేజీ నిర్వహణ అధ్వానంగా మారడంతో.. పల్లెల్లో ప్రజల జీవనం దినదిన గండంలా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. దోమల మందుకు కూడా నిధులు లేకపోవడంతో పంచాయతీల్లో డెంగ్యూ, మలేరియా విజృంభిస్తున్నాయన్నారు.

మిగతా 2లో.

# ఎందరో పోరాటాల ఫలితంగా స్వాతంత్ర్యం


**స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతినుద్దేశించి ప్రసంగించిన రాష్ట్రపతి**



**హైదరాబాద్,ఆగస్ట్ 14,ప్రజావినికిడి:** భారతదేశ 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జాతిని ఉద్దేశించి ప్రసంగించారు. దేశ ప్రజలకు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకలను ఎంతో సంబరంగా జరుపుకోవడానికి 140 కోట్ల మంది ప్రజలు సిద్ధమవుతున్నారన్నారు. దేశ గౌరవం, ఐక్యతను చాటే ఈ వేడుక మనకందరికీ గర్వకారణమన్నారు. ఎస్సీ, ఎస్టీ, అణగారిన వర్గాల సంక్షేమం కోసం నరేంద్రమోదీ ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు చేపట్టిందన్నారు. ఆర్థిక, క్రీడా, మౌలిక వసతుల కల్పన రంగాల్లో దేశం సాధించిన విజయాలను ఆమె ప్రశంసించారు. ప్రపంచంలోనే ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ నిలవడం గర్వకారణమని పేర్కొన్నారు.ఎందరో పోరాటాలు చేసిన ఫలితంగా దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందన్నారు. ఆగస్ట్ 14వ తేదీ దేశవిభజన నాటి పీడకలను స్మరించుకునే రోజు అన్నారు. దేశ విభజన సమయంలో వేలాదిమంది బలవంతంగా దేశం విడిచి వెళ్లవలసిన పరిస్థితులు ఏర్పడ్డాయని... ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారన్నారు.దేశ స్వాతంత్ర్యం కోసం గిరిజనులు చేసిన పోరాటాన్ని ఆమె గుర్తు చేసుకున్నారు. భగవాన్ బిర్సా ముండా జయంతిని జన్‌జాతీయ గౌరవ్ దివస్‌గా జరుపుకొంటున్నామని, వచ్చే ఏడాది ఆయన 150వ జయంత్యుత్సవాన్ని ఎంతో ఘనంగా జరుపుకుంటున్నామని పేర్కొన్నారు.

స్వాతంత్ర్య సమరయోధులకు నివాళిగా కొత్త క్రిమినల్ చట్టాలను ప్రభుత్వం అమల్లోకి తెచ్చిందని పేర్కొన్నారు. ప్రభుత్వం సాధించిన విజయాలను ఈ సందర్భంగా ప్రస్తావించారు. గత కొన్నేళ్లలో మౌలిక సదుపాయాల రంగంలో ఎంతో పురోగతి సాధించామన్నారు. నూతన జాతీయ విద్యావిధానం ఫలితాలను ఇస్తోందన్నారు.

# సుంకిశాల ఘటనపై చర్యలు ప్రాజెక్టు డైరెక్టర్ సుదర్శన్‌పై బదిలీ వేటు



**హైదరాబాద్,,ప్రజావినికిడి:** సుంకిశాల ఘటనపై తెలంగాణ ప్రభుత్వం చర్యలకు ఉపక్రమించింది. సుంకిశాల ప్రాజెక్టు డైరెక్టర్ సుదర్శన్‌పై బదిలీ వేటు వేసింది. ఈ ప్రాజెక్టు కన్‌స్ట్రక్షన్ సర్కిల్-3 అధికారులు సీజీఎం కిరణ్, జీఎం మరియరాజ్, డీజీఎం ప్రశాంత్, మేనేజర్ హరీశ్‌ను సస్పెండ్ చేసింది. ఈ మేరకు పురపాలకశాఖ కార్యదర్శి దానకిశోర్ ఆదేశాలు జారీ చేశారు. జలమండలి ఆధ్వర్యంలో నిర్మిస్తున్న సుంకిశాల పంపుహౌస్ రక్షణగోడ కూలిపోవడంతో పాటు పంపుహౌస్ పూర్తిగా నీట మునగడంపై అంతర్గత విచారణ జరిగింది. ఆ నివేదికను విచారణ కమిటీ ప్రభుత్వానికి అందజేసింది. దీంతో విధుల్లో నిర్లక్ష్యం వహించినందుకు సంబంధిత అధికారులపై ప్రభుత్వం చర్యలు తీసుకుంది. నిర్మాణ సంస్థకు షోకాజ్ నోటీసు జారీ చేసింది.

# నిందితులను రక్షించే ప్రయత్నం

**హాస్పిటల్, స్థానిక యంత్రాంగంపై సందేహాలకు తావుకలకత్తా డాక్టర్‌పై అత్యాచారం, హత్యపై ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ**

**నిందితులకు సమాజంలో ఒక ఉదాహరణగా మిగిలే విధంగా శిక్ష విధించాలని డిమాండ్**



:**హైదరాబాద్,ఆగస్ట్ 14,ప్రజావినికిడి:** అత్యాచారం, హత్యకు గురైన కల్‌కత్తా డాక్టర్ కుటంబానికి ఎట్టి పరిస్థితిలోనూ న్యాయం జరుగాలని కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ అన్నారు. ఈ ఘటన తనను తీవ్రంగా కలచివేసిందని, మనసుకు ఎంతో బాధ కలిగించిందని ఆయన తెలిపారు. నిందితులకు సమాజంలో ఒక ఉదాహరణగా పేర్కొనే విధంగా శిక్ష విధించాలని అన్నారు. కోల్‌కతాలోని ఆర్‌జీ కర్ మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్‌లో ట్రైనీ డాక్టర్‌పై అత్యాచారం చేసి హత్య చేసిన నిందితులను రక్షించడానికి ప్రయత్నిస్తున్నారని స్థానిక యంత్రాంగాన్ని తప్పుపట్టారు. ఘటనపై యావత్ దేశం దిగ్భ్రాంతికి గురైందని, డాక్టర్‌పై ఇంతటి క్రూరమైన, అమానవీయ చర్యతో దేశవ్యాప్తంగా వైద్యుల సంఘం, మహిళల్లో తీవ్రమైన అభద్రతా వాతావరణం నెలకొందని రాహుల్ అన్నారు.బాధితురాలికి న్యాయం చేయడానికి బదులు నిందితులను రక్షించే ప్రయత్నం చేయడం పట్ల హాస్పిటల్ మరియు స్థానిక యంత్రాంగంపె తీవ్రమైన సందేహాలకు అవకాశం ఇస్తున్నదని ఆయన అన్నారు. మెడికల్ కాలేజీ వంటి ప్రదేశంలోనే వైద్యులు సురక్షితంగా లేకుంటే, తల్లిదండ్రులు చదువుల కోసం తమ కూతుళ్లను ఎలా బయటకు పంపుతారని రాహుల్ ప్రశ్నించారు. నిర్భయ కేసు తర్వాత చేసిన కఠిన చట్టాలు కూడా ఇలాంటి నేరాలను నిరోధించడంలో ఎందుకు విఫలమయ్యాయన్నది ఆలోచించాలని రాహుల్ అన్నారు.



# యాదయ్యకు రాష్ట్రపతి గ్యాలెంటరీ

2లో.

- దేశంలో ఒక్కరికే ఈ పురస్కారం
- ప్రాణాలను పణంగా పెట్టి సాహసాన్ని ప్రదర్శించిన హెడ్ కానిస్టేబుల్ యాదయ్యకు కేంద్రం రివార్డు
- మాదాపూర్ సిసిఎస్‌లో పని చేస్తున్న యాదయ్య

# మహిళల పట్ల ప్రతి ఒక్కరిలోనూ గౌరవం పెరగాలి

## పని ప్రదేశాల్లో వారి రక్షణకు చర్యలు తీసుకుంటాం

## కోల్‌కతా ఘటన సమాజానికి తలవంపులు

## వైద్యుల ఆందోళనకు మద్దతు తెలిపిన మంత్రి సీతక్క



హైదరాబాద్,ఆగస్ట్ 14,ప్రజావినికిడి:కోల్‌కతా హత్యాచార ఘటనకు నిరసనగా గాంధీ ఆస్పత్రిలో వైద్యులకు చేపట్టిన ఆందోళనకు మంత్రి సీతక్క సంఘీభావం ప్రకటించారు. ఓ రోగిని పరామర్శించేందుకు గాంధీ ఆసుపత్రికి వచ్చిన మంత్రి సీతక్క.. మహిళలపై అఘాయిత్యాలను నిలువరించాలని వ్యాఖ్యానించారు. మహిళలు దేవతలతో సమానమని.. ఇప్పుడిప్పుడే మహిళలు బయటకి వస్తున్నారని అన్నారు. ఇలాంటి ఘటనలు మహిళలను మళ్ళీ మధ్య యుగాలకు తీసుకువెళు_న్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కోల్‌కతాలో వైద్యురాలిపై హత్యాచారం హేయమని.. వైద్యులకు అండగా మేము నిలబడతామన్నారు. తరగతి గదుల నుంచి మహిళలను గౌరవించాలని నేర్పించాలన్నారు. తప్పు చేసిన వారు ఎవరైనా ఉపేక్షించకూడదని వ్యాఖ్యానించారు. మహిళా రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని.. మహిళా భద్రతపై ప్రతి ఒక్కరి ఆలోచన మారాలని, అందుకోసం కృషి చేస్తామన్నారు. డ్రగ్స్ నియంత్రణకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అలాగే మహిళా భద్రతపై కూడా పూర్తి స్థాయిలో కృషి చేస్తామన్నారు. కఠినమైన చట్టాలను అమలు చేయడంతో పాటు ఇలాంటివి జరగకుండా దీర్ఘకాలిక ప్రణాళికలు చేపట్టాలని సూచించారు. సీఎం రేవంత్ రెడ్డితో కలిసి మహిళా భద్రతకు కృషి చేస్తామన్నారు. వైద్యుల భద్రత మనందరి బాధ్యత అంటూ మంత్రి తెలిపారు. బాధితుల కుటుంబాలకు అన్నిరకాలుగా న్యాయం జరగాలన్నారు. పని ప్రదేశాల్లో భద్రత చాలా ముఖ్యమని ఆమె వెల్లడించారు. అలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటామని మంత్రి స్పష్టం చేశారు. వైద్యులకు తమ ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి సీతక్క అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మెడికోల రక్షణకు ప్రత్యేక చట్టాలు తీసుకురావాలి అని డిమాండ్ చేస్తూ గాంధీ లో జూనియర్ డాక్టర్లు నిరసన తెలిపారు. కలకత్తాలో మెడికల్ విద్యార్థి మీద జరిగిన దాడికి కారణం అయిన నిందితులను కఠినంగా శిక్షించాలని.. ఘటనపై సీబీఐ ద్వారా వాస్తవాలను వెలికి తీయాలని డిమాండ్ చేశారు. మెడికల్ కాలేజ్ లో రెసిడెంట్ డాక్టర్లకు, జూనియర్ డాక్టర్లకు కనీస వసతులు లేవని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పోలీస్ సిబ్బందితో రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. హాస్పిటల్ వార్డులలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని..మెడికోలకు ప్రత్యేక రక్షణ చట్టం ఉన్నపటికీ ప్రభుత్వాలు అమలు చేయడం లేదని వాపోయారు. ఎమ్జర్గ÷న్సీ సేవలు మినహా మిగతా వైద్య సేవలను నిలిపి నిరసన వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు.ప్రభుత్వాలు స్పందించే వరకు తమ నిరసన కార్యక్రమాలు ఉంటాయని జూనియర్ డాక్టర్లు తెలిపారు.

# మా పోటీ ... ప్రపంచంతోనే...

హైదరాబాద్,ఆగస్ట్ 14,ప్రజావినికిడి:
తమ విదేశీ పర్యటన ద్వారా తెలంగాణకు రూ.31,500 కోట్ల పెట్టుబడులు వచ్చాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. తాము పక్షం రోజుల పాటు అమెరికా, దక్షిణ కొరియాలలో పర్యటించామన్నారు. హైదరాబాద్‌లోని కోకాపేటలో కాగ్నిజెంట్ సంస్థ కొత్త క్యాంపస్‌ను మంత్రి శ్రీధర్ బాబుతో కలిసి ఆయన ప్రారంభించారు.




ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... హైదరాబాద్ రెండో రింగ్ రోడ్డు ప్రాంతంలో మ్యానుఫ్యాక్చరింగ్ హబ్‌ను ఏర్పాటు చేస్తామని చెప్పారు. రీజినల్ రింగ్ రోడ్డు ద్వారా సెమీ అర్బన్ ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు. నిజాంలు హైదరాబాద్ నగరాన్ని నిర్మిస్తే, బ్రిటిషర్స్ కాలంలో సికింద్రాబాద్‌ను నిర్మించారన్నారు.
1992లో నేదురుపల్లి జనార్దన్ రెడ్డి ఐటీ సెక్టార్ కోసం పునాదిరాయి వేశారని, ఆ తర్వాత ఆ కార్యక్రమం ఆగిపోతే... చంద్రబాబు వచ్చాక హైటెక్ సిటీని నిర్మించారన్నారు. హైటెక్ సిటీ నిర్మాణంతో హైదరాబాద్ నగరానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు వచ్చాయన్నారు. చంద్రబాబు, వైఎస్ సైబరాబాద్‌ను మూడో నగరంగా నిర్మించారన్నారు. ఈరోజు హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్... మూడు నగరాలు ఉన్నాయన్నారు. కులీకుతుబ్ షా మొదలు చంద్రబాబు వరకు ప్రతి ఒక్కరు హైదరాబాద్ నగర అభివృద్ధి విషయంలో రాజీపడలేదన్నారు. సిద్ధాంతపరంగా, రాజకీయంగా విభేదాలు, భిన్నాభిప్రాయాలు ఉన్నప్పటికీ హైదరాబాద్‌పై ఆ ప్రభావం పడకుండా చూశారన్నారు. అలాంటి విధానాలు కొనసాగించాలని తాము భావిస్తున్నామన్నారు. ఇప్పుడు అంతర్జాతీయ విమానాశ్రయానికి కూతవేటు దూరంలో తమ ప్రభుత్వం నాలుగో నగరాన్ని నిర్మించాలని నిర్ణయించిందన్నారు. అమెరికా, సౌత్ కొరియా సహా విదేశాలు పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధంగా ఉన్నాయని, వాటికి ఈ నాలుగో నగరం వేదిక అవుతుందన్నారు. ఈ నగరం అభివృద్ధి చెందాలంటే... అలాగే నిరుద్యోగ సమస్యకు పరిష్కారం కావాలంటే ప్రభుత్వం పారదర్శకంగా ఉండాలన్నారు. ఏపీలో ప్రభుత్వం మారగానే... తెలంగాణకు ఆంధ్రప్రదేశ్ నుంచి పోటీ ఉంటుందని, హైదరాబాద్ నుంచి పెట్టుబడులు తరలిపోతున్నాయని మాట్లాడారని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. కానీ తన పోటీ ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలతో కాదని... తన పోటీ ప్రపంచంతో అన్నారు. తన వద్ద హైదరాబాద్ నగరమే ఉందన్నారు. దేశంలోనే అత్యధిక ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే కాగ్నిజెంట్ వంటి సంస్థలు ఉన్నాయన్నారు.తాము పక్క రాష్ట్రాలతో పోటీ పడే ఆలోచనను పక్కన పెట్టి ప్రపంచంతో పోటీ పడే విధానంతో ముందుకు సాగుతున్నామన్నారు. పక్క రాష్ట్రాలతో తమకు పోటీ లేదన్నారు. పక్క రాష్ట్రాల వద్ద హైదరాబాద్ వంటి నగరం లేదన్నారు. అన్నింటికంటే ఇక్కడున్న సానుకూల పరిస్థితులు ఎక్కడా లేవన్నారు. తమ వద్ద అన్ని మౌలిక సదుపాయాలు ఉన్నాయన్నారు.

# యాదయ్యకు రాష్ట్రపతి గ్యాలెంటరీ

హైదరాబాద్,ఆగస్ట్ 14,ప్రజావినికిడి:
పంద్రాగస్ట్ ది నో త్సవాన్ని పురస్కరించుకుని కేంద్ర హెూం శా ఖ, పోలీసు, ఫైర్ సర్వీస్, హెూంగార్డ్, సివిల్ డిఫె న్స్ అధికారులకు వివిధ పోలీసు పతకాలను బు ధవారం ప్రకటించింది. దేశవ్యాప్తంగా మొత్తం 1037 మందికి ఈ పతకాలను ప్రదానం చేయ నున్నారు. ఇక, ఈసారి అత్యున్నత రాష్ట్రపతి గ్యాలంటరీ పోలీసు పతకం ఒకరికి మాత్రమే వరించింది. అది కూడా తెలంగాణ రాష్ట్రానికి చెందిన వ్యక్తి కావడం విశేషం. మాదాపూర్ సిసిఎస్‌కు చెందిన హెడ్ కానిస్టేబుల్ చదువు యాదయ్యకు రాష్ట్రపతి గ్యాలంటరీ మెడల్‌ను ప్రకటించారు. రాష్ట్రపతి గ్యాలంటరీ మెడల్ యాద య్యకు రావడంపై రాష్ట్ర డిజిపి డా.జితేందర్ హర్షం వ్యక్తం చేశారు. యాదయ్యను తన కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. జూలై 25, 2022న చైన్ స్నాచింగ్‌లు, ఆయుధాల వ్యాపారంలో ప్రమేయం ఉన్న కరుడుగట్టిన నేరస్థులు ఇషాన్ నిరంజన్ నీలంనల్లి, రాహుల్ పాల్గొన్న ప్రమాదకరమైన దోపిడీ సంఘటనలో హెడ్ కానిస్టేబుల్ యాదయ్య అసాధారణ ధైర్యాన్ని ప్రదర్శించారు.



2022 జూలై 25 సాయంత్రం సైబరాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలోని రామచంద్రాపురంలో 72 ఏళ్ల మహిళ కె. కాత్యాయని తన నివాసానికి వెళు_న్నప్పుడు బైక్‌పై వచ్చిన ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు ఆమె బంగారు గొలుసు లాగారు. ధైర్యంగా ఆమె గొలుసులో కొంత భాగం పట్టుకున్నప్పటికీ గాయపడ్డారు. దొంగలు ఎక్కువ భాగం గొలుసును దొంగిలించి పరారయ్యారు. పిటిషన్‌ను స్వీకరించిన వెంటనే హెడ్ కానిస్టేబుల్ యదయ్య, కానిస్టేబుళ్లు ఎం. రవి, ఏ.ధేబాష్ సహకారంతో నిందితులను అరెస్టు చేయడానికి ఒక ఆపరేషన్‌ను నిర్వహించారు. సిసిటివి ఫుటేజ్‌తో సహా సాక్ష్యాలను జాగ్రత్తగా సేకరించారు. దీని ద్వారా నిందితులను గుర్తించారు. మరుసటి రోజు 2022 జూలై 26న కానిస్టేబుల్ ఎం. కృష్ణ బోల్లారం ఎక్స్ రోడ్డు వద్ద నిందితులను గుర్తించారు. హెడ్ కానిస్టేబుల్ యాదయ్య తన బృందంతో నిందితులను అరెస్టు చేయడానికి వెనువెంటనే వెళ్లారు. అరెస్టును ప్రతిఘటించిన నిందితులు హెడ్ కానిస్టేబుల్ యాదయ్యపై దారుణమైన దాడికి పాల్పడ్డారు. ఛాతి, వీపు, చేయి, కడుపు, పలు చోట్ల అనేకసార్లు పొడవడంతో ఆయనకు తీవ్ర గాయాలయ్యాయి.
అయినప్పటికీ యాదయ్య అద్భుత ధైర్యాన్ని ప్రదర్శించి ఇద్దరు నిందితులను పట్టుకున్నారు. తీవ్ర గాయాల కారణంగా హెడ్ కానిస్టేబుల్ యాదయ్య 17 రోజులు ఆస్పత్రిలో చికిత్స పొందారు. పట్టుబడిన నిందితులు ఇషాన్ నిరంజన్ నీలంనల్లి (21), రాహుల్ (19)లు అనేక నేరాలకు పాల్పడినట్లు తేలింది. కర్ణాటక రాష్ట్రం లోని గుల్బర్గా జిల్లా లో, అశోకనగర్ పోలీస్ స్టేషన్‌ను భయభ్రాంతులకు గురిచేసి ప్రజల నుండి విలువైన వస్తువులను కూడా దోచుకున్నారు. ఒక వాచ్‌మన్‌ను ఇనుప రాడ్డుతో బెదిరించారు. పోలీస్ బృందం యొక్క సంకల్పం, ధైర్య సాహసాలతో బంగారు ఆభరణా లు, ఆయుధాలు, మొబైల్ ఫోన్లు సహా దొంగలించిన బడిన వస్తువులను రికవరీ చేశారు. హెడ్ కానిస్టేబుల్ యాదయ్య చర్యలను డిజిపి ప్రశంసిం చారు. ఆయన అచంచలమైన స్ఫూర్తి, విధి నిర్వహణకు కట్టుబడి ఉండటం అద్భుతమైనదిగా అభివర్ణిం చారు. ఆయన ధైర్యవంతమైన చర్యల ఫలితంగా చైన్ స్నాచింగ్, ఆయుధాల వ్యాపారం చేసే ఇద్దరు దుండగులను బంధించే క్రమంలో ఆయన చూపిన ధైర్యసాహసాలకు గానూ ఈ ఏడాది అత్యున్నత రాష్ట్రపతి గ్యాలంటరీ పతకాన్ని ప్రకటించారు.డిజిపితో పాటు అదనపు డిజిపిలు సంజయ్ కుమార్ జైన్, విజయ్ కుమార్,ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ఎం. రమేష్ తదితరులు పాల్గొని పురస్కార గ్రహీతను సత్కరించారు.

తెలంగాణ పోలీసులకు పతకాల పంట

తెలంగాణ పోలీసులకు 21 మెడల్స్ లభించాయి. అందులో ప్రెసిడెంట్ మెడల్ ఫర్ గ్యాలంటరీ అవార్డు చదువు యాదయ్య (హెడ్ కానిస్టేబుల్), విశిష్ట సేవకు ప్రెసిడెంట్ మెడల్ %-% సంజయ్ కుమార్ జైన్ (అదనపు డిజిపి), కటకం మురళీధర్ (డిసిపి) ఎంపికయ్యారు. అదేవిధంగా మెరిటోరి యస్ సర్వీస్ మెడల్స్- అవినాష్ మొహంతి (సైబరాబాద్ పోలీసు కమిషనర్), కమాండంట్ జమీల్ బాషా, అదనపు ఎస్‌పి పి.కృష్ణమూర్తి , ఎస్ఐ లు కే.రాము, అబ్దుల్ రఫీక్, ఇక్రమ్ అబ్‌ఖాన్, శ్రీనివాస్ మిశ్రా, కే.బాలకృష్ణయ్య, ఏ.లక్ష్మయ్య, జి.వెంకటేశ్వర్లు, ఇన్‌స్పెక్టర్ నూతలపాటి జ్ఞాన సుందరి ఉన్నారు. మెడల్ ఫర్ గ్యాలంటరీ అవార్డుకు ఎస్‌పి సునీల్ దత్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ మోర కుమార్, రిజర్వ్ ఎస్ఐ శనిగరపు సంతోష్ , జూనియర్ కమాండోలు ఏ.సురేష్, వి.వంశీ, కంపాటి ఉపేందర్, పాయం రమేష్‌లు ఎంపికయ్యారు.

# కొత్త ఎంఎల్‌సిల నియామకాలను ఆపలేం

(మొదటి పేజీ తరువాయి)
గవ ర్నర్ నామి నేట్ చేయడాన్ని తాము అడ్డుకోలేమని ధర్మాసనం స్పష్టం చేసింది. కొత్త ఎంఎల్‌సిల నియామకాన్ని అడ్డుకుంటే గవర్నర్, ప్రభుత్వ హక్కులు హరిం చినట్లు అవుతుందని న్యాయస్థానం అభిప్రాయపడింది. ఎంఎల్‌సిలను ఎప్పటికప్పుడు నియామకాలు చేపట్టడ మన్నది ప్రభుత్వ విధి అని పేర్కొంది. విచారణను నాలుగు వారాల పాటు వాయిదా వేసింది. కెసిఆర్ ప్రభుత్వ హయాంలో దాసోజు శ్రవణ్, కుర్ర సత్యనారాయణ నియామకాలను గవర్నర్ పక్కన పెట్టారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడిన తరువాత కోదండరాం, అమీర్ అలీఖాన్ ను ఎంఎల్‌సిలుగా ఆమోదం తెలిపారు. వీరిద్దరి నియామకంలో గవర్నర్ పరిధి దాటి వ్యవహరించారని దాసోజు శ్రవణ్, కుర్ర సత్యనారాయణ హైకోర్టును ఆశ్రయించారు. ఎంఎల్‌సి నియామక గెజిట్ కొట్టివేస్తూ కోదండరాం, అమీర్ అలీఖాన్ నియామకంపై స్టే విధిస్తూ హైకోర్టు తీర్పు ఇచ్చింది. హైకోర్టు ఇచ్చిన తీర్పు పై బుధవారం సుప్రీంకోర్టు స్టే విధిస్తూ నిర్ణయం వెల్లడించింది.

# ఓబీసీ కన్వీనర్‌గా అవకాశం ఇస్తే దేశం మొత్తం తిరుగుతా

## మాజీ ఎంపి విహెచ్ వెల్లడి



హైదరాబాద్,ఆగస్ట్ 14,ప్రజావినికిడి:
తనకు ఓబీసీ కన్వీనర్ గా అవకాశం ఇస్తే దేశం మొత్తం తిరుగుతా' అని మాజీ ఎంపీ వి.హనుమంతరావు అన్నారు. బుధవారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడ అన్యాయం జరిగినా తాను అక్కడి వెళ్లి న్యాయం కోసం పోరాడుతానన్నారు. 'నాకు రెండు సార్లు సీఎం అవకాశం వచ్చినా నేను తీసుకోలేదు..నాకు పదవులు ముఖ్యం కాదు.. పార్టీ కోసం పని చేస్తా' అని స్పష్టం చేశారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దేశానికి ప్రధాని కావాలనేదే తన ఏకైక లక్ష్యమన్నారు. నిన్న ఏఐసీసీ మీటింగ్‌లో సోనియా గాంధీ , రాహుల్ గాంధీ, మల్లి కార్జున ఖర్గే లు కులగణన చేయాలని చెప్పారన్నారు. కులగణన జరిగితే సామాజిక న్యాయం జరుగుతుందని రాహుల్ గాంధీ ఆలోచన అని చెప్పుకొచ్చారు. 1931 లో కులగణన జరిగిందని... మళ్ళీ ఇప్పటి వరకు జరగలేదన్నారు. బీజేపీ పార్టీ తప్ప అన్ని రాజకీయ పార్టీలు కూడా కులగణన చేయాలంటున్నాయన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో కులగణన బిల్ పెట్టారన్నారు. కులగణన కోసం రూ.150 కోట్ల బ్జడెట్‌ను కూడా కేటాయించారన్నారు. ఓబీసీ ఎంపీల కన్వీనర్‌గా కోట్లాడి ఐఐటీ, ఐఐఎమ్‌లలో రిజర్వేషన్‌ను తీసుకొచ్చానని తెలిపారు. ఇప్పుడు ఎంతో మందికి ఉద్యోగాలు వచ్చాయని హనుమంతరావు పేర్కొన్నారు.

# ఆర్టీసీ డిపోల ప్రైవేటీకరణ దుష్ప్రచారం: సజ్జన్నార్

హైదరాబాద్,ఆగస్ట్ 14,ప్రజావినికిడి: రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ డిపోలను ప్రైవేట్ పరం చేస్తున్నారని జరుగుతున్న ప్రచారం అవాస్తవమని టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం స్పష్టం చేసింది. సంస్థ ప్రతిష్టకు భంగం కలిగించేలా కొందరు చేస్తోన్న ఈ దుష్ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపింది. కేంద్ర ప్రభుత్వ ఈవీ పాలసీ ప్రకారమే పర్యావరణహితమైన ఎలక్ట్రిక్ బస్సులను ప్రయాణికులకు అందుబాటులోకి సంస్థ తీసుకొస్తోందని పేర్కొంది. డిపోల్లో ఎలక్ట్రిక్ బస్సులతో సహా అన్ని బస్సుల ఆపరేషన్స్ నిర్వహణ పూర్తిగా టీజీఎస్ఆర్టీసీ ఆధ్వర్యంలోనే జరుగుతుందని, అందులో ఎలాంటి అనుమానాలు అవసరం లేదని వెల్లడించింది. ఈ మేరకు సదరు సంస్థ ఎండీ వీసీ సజ్జనార్ సోషల్ మీడియా వేదికగా సుధీర్ఘ పోస్టును పంచుకున్నారు.

# కాంగ్రెస్ పాలనలో పల్లెలు, పట్టణాలు కంపు కొడుతున్నాయి

(మొదటి పేజీ తరువాయి)
'పంచాయతీలకు నిధులివ్వకుండా ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడటమేనా.. మీ ప్రజాపాలన అంటే.. ?? నాడు.. బీఆర్ఎస్ పాలనలో ప్రతి నెలా పంచాయతీలకు ఠంచన్ గా రూ.275 కోట్లు విడుదల చేశాం.. నేడు.. పెండింగ్ బిల్లులు చెల్లించాలని అడిగిన పాపానికి 1,800 మాజీ సర్పంచ్ లపై నిర్బంధాలు.. అక్రమ అరెస్టులు..! 15వ ఆర్థిక సంఘం నుంచి అందిన రూ.500 కోట్ల నిధులను గ్రామ పంచాయతీలకు ఇంకెప్పుడు ఇస్తారు..? ఉపాధి హామీ పథకం, హెల్త్ మిషన్ నుంచి వచ్చిన రూ.2,100 కోట్ల కేంద్ర నిధులను ఎందుకు దారి మళ్లించారు..?? 12,769 పంచాయతీల్లో పేరుకుపోయిన విద్యుత్ బకాయిలే రూ.4,305 కోట్లని అంచనా. వాటి పరిస్థితి ఏంటి..???' అని ప్రశ్నించారు.దేశానికే పట్టుగొమ్మలుగా భావించే పల్లెలపై కాంగ్రెస్ పాలనలో ఎందుకింత నిర్లక్ష్యమని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పాలనలో.. పల్లెల్లో పాలన పూర్తిగా పడకేస్తే.. ఇక పట్టణాలు పెను సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నాయన్నారు. గ్రేటర్‌తో పాటు.. రాష్ట్రంలోని 12 కార్పొరేషన్లు, 129 మున్సిపాలిటీల్లో కనీసం కార్మికులకు వేతనాలు కూడా చెల్లించలేని దుస్థితి నెలకొందని పేర్కొన్నారు. రాష్ట్ర బడ్జెట్‌లో జీహెచ్ఎంసీకి అరకొర నిధులు కేటాయించడంతో.. మహానగరంలో అభివృద్ధి పనులు పూర్తిగా మూలనపడిన మాట వాస్తవం కాదా? అని ప్రశ్నించారు.కాంగ్రెస్ చెప్పుకునే ప్రజాపాలనలో.. పల్లె ప్రగతికి పాతరేసి.. పట్టణ ప్రగతిని అడ్రస్ లేకుండా చేసిన మాట నిజం కాదా? అని నిలదీశారు. మున్సిపాలిటీల్లో పెండింగ్ పనులకు మోక్షం లేదు.. కొత్త పనులకు ప్రణాళిక లేదని విమర్శించారు. నిధులు లేక పూర్తిగా నీరసించిన మున్సిపాలిటీల్లో కనీసం అత్యవసర మరమ్మతులకు కూడా పైసలు లేకపోవడం దుర్మార్గం కాదా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. వర్షాకాలంలో అధ్వానంగా మారిన రోడ్లతో ప్రతినిత్యం అవస్థలు పడుతున్న ప్రజలకు ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు.మున్సిపాలిటీల్లో రూ.1200 కోట్లకుపైగా ఉన్న పెండింగ్ బిల్లులను ఇంకెప్పుడు విడుదల చేస్తారో చెప్పాలన్నారు. సాక్షాత్తూ ముఖ్యమంత్రే స్వయంగా పర్యవేక్షిస్తున్న మున్సిపల్ శాఖకే ఈ స్థాయిలో నిధుల కొరత ఉంటే.. ఇక ఇతర శాఖల దుస్థితి ఏమిటన్నారు. ఆగస్ట్ 15 లోపు బకాయిలు చెల్లించకపోతే ఆందోళనకు సిద్ధమవుతున్న మున్సిపల్ కాంట్రాక్టర్ల కష్టాలను తీర్చే తీరిక ఈ ప్రభుత్వానికి ఉందా?...కనీసం కార్మికులకు వేతనాలు కూడా చెల్లించలేని దుస్థితి నుంచి పురపాలక శాఖను ఇప్పటికైనా గట్టెక్కించే ధైర్యం ఉందా??... మున్సిపాలిటీల్లో దెబ్బతిన్న రోడ్లు, పొంగిపొర్లుతున్న డ్రైనేజీల మరమ్మతులను యుద్ధప్రాతిపదికన చేపట్టే ఆలోచన ఉందా?? అని ప్రశ్నల వర్షం కురిపించారు.బీఆర్ఎస్ హయాంలో పదేళ్లు పచ్చగా కళకళలాడిన పల్లెలు, ప్రగతిపథంలో దూసుకుపోయిన పట్టణాలు.. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నాయన్నారు. మీ అసమర్థతకు, పాలనా వైఫల్యాలకు నిలువెత్తు నిదర్శనం ప్రస్తుత స్థితి అని... మీ చేతకానితనాన్ని తెలంగాణ సమాజం గమనిస్తోందనే విషయాన్ని మరిచిపోకండని కేటీఆర్ హెచ్చరించారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

గురువారం15 ఆగష్టు 2024



# హర్ గర్ పే తిరంగా జెండా కార్యక్రమం నిర్వహించిన బిజెపి నేతలు..



ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
కేంద్ర రాష్ట్ర పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు హర్ ఘర్ పే తిరంగా జెండా కార్యక్రమాన్ని బుధవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ ఆధ్వర్యంలో నిర్వహించినకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్,మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కన్వీనర్ డాక్టర్ ఎస్ మల్లారెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి గిరివర్ధన్,జిల్లా కార్యదర్శి భరత్ సింహారెడ్డి,అసెంబ్లీ కన్వీనర్ జెకె శేఖర్ యాదవ్,125 గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి హాజరవడం జరిగింది. పార్లమెంట్ సభ్యులు రాజేందర్ మాట్లాడుతూ,ప్రతి ఒక్క యువకుడి లో దేశభక్తిని నింపే విధంగా ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని ఈ కార్యక్రమంలో పాల్గొన్న భగీరథ జూనియర్ కాలేజ్ యాజమాన్యులు నల్ల జయ శంకర్ గౌడ్ ని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలోడివిజన్ అధ్యక్షులు సాయినాథ్ నేత,పులి బలరాం,పత్తి సతీష్, రాష్ట్ర బీజేపీ నాయకులు దయాకర్ , రాష్ట్ర మైనారిటీ మోషే ఉపాధ్యక్షులు భరత్ రెడ్డి నియోజకవర్గ జిల్లా రాష్ట్ర నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరవడం జరిగింది.

### అబ్దుల్లాపూర్మెట్ మండల మాజీ జడ్పిటిసి బింగి దేవదాసు గౌడ్

# నూతన గృహప్రవేశానికి హాజరైన

### తెలంగాణ రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్రెడ్డి రామ్ రెడ్డి



ప్రజావినికిడి,(అబ్దుల్లాపూర్మెట్):
అబ్దుల్లాపూర్మెట్మండలం మాజీ జెడ్పిటిసి బింగి దేవదాసు గౌడ్ నూతన గృహప్రవేశానికి హాజరైన తెలంగాణ రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్రెడ్డి రామ్ రెడ్డి మాజీ జెడ్పిటిసి బింగి దేవదాసు గౌడ్ కి శుభాకాంక్షలు తెలియజేశారు కుటుంబ సభ్యులంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నాను అని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూదన్ రెడ్డి పెద్ద అంబర్ పేట మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి జైపాల్ రెడ్డి. అంతటి ఉష గౌడ్, తారామతి పేట మాజీ ఎంపీటీసీ వెంకటేష్ వివిధ పార్టీ నాయకులు నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# విద్యార్థులకు టై బెల్టులను పంపిణి చేసిన:

### కవ్వగూడ,సుల్తాన్ పల్లి, కెవి దొడ్డి మాజి ఎంపీటీసీ సంగీత సుద్దేశ్వర్..




ప్రజావినికిడి (శంషాబాద్),ఆగస్టు 14:
శంషాబాద్ మండల సుల్తాన్ పల్లి గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు టై ,బెల్టు లను కవ్వగూడ,సుల్తాన్ పల్లి,కెవి దొడ్డి మాజి ఎంపీటీసీ సంగీత సుద్దేశ్వర్ ముదిరాజ్ పంపిణి చేశారు.సుద్దేశ్వర్ ముదిరాజ్ తన సొంత నిధులతో విద్యార్థులకు టై, బెల్టు లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు.
ఈ సందర్భంగా సిద్ధేశ్వర్ మాట్లాడుతూ, విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రులకు సమాజానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఆగి రెడ్డి, లక్ష్మయ్య,దేవేందర్, మాజీ వార్డ్ మెంబర్ శ్రీశైలం,విక్రమ్, రాఘవేందర్ అతితరులు పాల్గొన్నారు.

# దుండిగల్,బాచుపల్లి మండలంలో

### “హైడ్రా” కమిషనర్ ఏవి రంగనాథ్ ఐపీఎస్ పర్యటన..








ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
మల్లంపేట్ కత్వ చెరువు, లక్ష్మీ శ్రీనివాస కన్‌స్ట్రక్షన్, పాత హైదరాబాదు రోడ్డు లను పరిశీలించిన అనంతరం దుండిగల్ మండలం దొమ్మర పోచంపల్లి కుడికుంట చెరువులో అక్రమ నిర్మాణాన్ని హైడ్రా కమిషనర్ ఏవి రంగనాథ్ ఐపీఎస్ సందర్శించి పరిశీలించారు.. కుంటలు, చెరువులు ఆక్రమణలపై వచ్చిన ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో పరిశీలించి తదుపరి చర్యలకు ఆదేశాలు ఇస్తామని అన్నారు.

# యువమోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ తీరంగా ర్యాలీ

### దేశ ఐక్యత భద్రత కొరకు ఘర్ ఘర్ తిరంగా

### జిల్లా అధ్యక్షుడు బొక్క నరసింహ

### కాంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి



ప్రజావినికిడి, (రాజేంద్రనగర్):ఆగస్టు 14,
రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని శంషాబాద్ మండలంలో యువమోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ తీరంగ ర్యాలీ లో రాజేంద్రనగర్ నియోజకవర్గ కంటెస్టెంట్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసిన రంగా రెడ్డి జిల్లా అధ్యక్షుడు బొక్క నరసింహ రెడ్డి,ప్రేమ్ రాజ్,రాజేంద్రనగర్ నియోజకవర్గ,రంగా రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ అసెంబ్లీ కన్వీనర్ పొన్న మౌని మల్లేష్ యాదవ్, కొమురయ్య,బొక్క వేణు గోపాల్, వారితో పాటు కాలేజీ విద్యార్థుల తో కలిసి పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా దేశ ఐక్యత భద్రత కొరకు ఘర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 15వ తేదీన ప్రతి ఇంటి పై జాతీయ జెండాను ఆవిష్కరించాలన్నారు. స్వతంత్ర సమరయోధుల విగ్రహాలను శుభ్రం చేసి పూలమాలలు వేయాలన్నారు. శాశ్వతంత్ర పోరాటాన్ని గుర్తు చేసుకుంటూ, ప్రతి ఒక్కరిలో జాతీయ భావం ఒక్కమత్యం పెంపొదించాలన్నారు. భారతదేశానికి ఎన్నో ఏళ్ల బానిస సంఖ్యలను విడిపించిన మహనీయులను స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. హర్ ఘర్ తిరంగా కార్యక్రమం పౌరులకు త్రివర్ణ పతాకం తో అనుబంధం మరింత బలపడుతుందని దేశభక్తి భావన మరింత పెంపొందుతుందని ఆయన వెల్లడించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వంశీ యాదవ్,రాహుల్, సిద్దు, జగ్జీవన్,బొక్క గోపాల్,యదీష్ , బతుకు శ్రీనివాస్, గోవర్ధన్,విజయ్ నర్సింగ్, భాస్కర్, రాజు,రాజ్ మల్లేష్, చిన్న శంకర్ రెడ్డి,రిషి, దేవేందర్,కాలేజీ విద్యార్థులు పార్టీ నాయకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది.



# జై వ్యాక్సిన్ టీకా వేసుకోవాలి



ప్రజావినికిడి,(అంబర్ పేట్):
అంబర్ పేట్ డివిజన్ పటేల్ నగర్ లోనీ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థినీ, విద్యార్థులకు ఉచితంగా జై వ్యాక్సిన్ టీకాను ఇచ్చారు.ఈ కార్యక్రమానికి అంబర్ పెట్ కార్పొరేటర్ ఈ.విజయ్ కుమార్ గౌడ్ విచ్చేసి మాట్లాడుతూ,ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థులు పిల్లలందరూ కూడా జై వ్యాక్సిన్ టీకాను వేసుకోవాల్సిందిగా సూచించారు.ఈ వ్యాక్సిన్ వల్ల బ్రెయిన్ ట్యూబర్ రాకుండా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు ఎం. ప్రమీల,ఆశా వర్కర్లు విజయలక్ష్మి, శోభా,బిఆర్ఎస్ పార్టీ నాయకులు సంతోష్ చారి తదితరులు పాల్గొన్నారు.

# మహిళా మోర్చా అసెంబ్లీ కన్వీనర్ నాగమణికి శుభాకాంక్షలు...

### కార్పొరేటర్ రావుల శేషగిరి



ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
కుత్బుల్లాపూర్ నియోజకవర్గ మహిళా మోర్చా అసెంబ్లీ కన్వీనర్ గా నియమితులైన నాగమణి కి శుభాకాంక్షలు తెలియజేసిన బిజెపి నాయకులు 125 గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి కార్పొరేటర్ మాట్లాడుతూ, నియోజకవర్గంలోని అన్ని డివిజన్లోని మహిళా మోర్చా ప్రతిష్టంగా చేసి నారీ శక్తి బలాన్ని నియోజకవర్గంలో చూపించాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సాయినాథ్ నేత,పర్వ వేణు,పత్తి సతీష్ పులి బలరాం , రాష్ట్ర మాజీ మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు ఝాన్సీ, సీనియర్ బిజెపి నాయకులు కృష్ణవేణి,అరుణ పాల్గొనడం జరిగింది.

# గిరి పుత్రులకు ఆంజనేయుడి అండదండ..

### ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి..

### ఆలయాన్ని సందర్శించిన మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్

### దొంతికుంట తండాలో ఆంజనేయస్వామి దేవాలయం ప్రారంభోత్సవం..



ప్రజావినికిడి,(షాద్. నగర్):ప్రజలపై ఆంజనేయులు ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి తెలిపారు.ఫరూక్ నగర్ మండలంలోని దొంతికుంటా తండాలో శ్రీఆంజనేయ స్వామి దేవాలయం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్సి నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డితో పాటు స్థానిక మాజీ ఎమ్మెల్యే వై అంజయ్య యాదవ్,జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ఈట గణేష్ తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఆంజనేయ స్వామిని గిరిజనులు ఎంతో గొప్పగా కొలుస్తారని వారికి ఎల్లవేళలా స్వామి ఆశీస్సులు ఉంటాయని అన్నారు. గిరి పుత్రులకు అండదండ నా ఆంజనేయ స్వామి అని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్,మాజీ సర్పంచ్,మాజీ వార్డ్ మెంబెర్స్, బిఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# హిందువుల ని రక్షించండి

### :హిందు ఐక్యవేదిక..




**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
బంగ్లాదేశ్ లో హిందువుల పైన జరుగుతున్న దాడులను నిరసిస్తూ హిందూ ఐక్య వేదిక షాద్ నగర్ వారి ఆధ్వర్యంలో సామూహిక ర్యాలీ నిర్వహించారు.

# కృష్ణారెడ్డి పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, ఫోక్స్ ఆక్ట్ కింద కేసు పెట్టండి..

### లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు రాంబల్ నాయక్ మూడావత్

### అక్రమంగా అబార్షన్ చేసిన డాక్టర్ ను వెంటనే అరెస్ట్ చేయాలి..

### కొత్తూరులో నకిలీ వైద్యుడు రంజిత్ ఆసుపత్రిని సీజ్ చేయాలనీ డిమాండ్..

### శంషాబాద్ ఏసిపిని కలిసిన రాంబాల్ నాయక్..



ప్రజావినికిడి,(షాద్ నగర్):
గిరిజన మైనర్ బాలికను నమ్మించి గర్భవతిని చేసి ఆపై అబార్షన్ చేయించి ఆమె ప్రాణాలతో చెలగాటమాడిన దుర్మార్గులపై పోలీసు శాఖ కఠిన చర్యలు తీసుకోవాలని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబు నాయక్ మూడవత్ డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఉమ్లా నాయక్ తో కలిసి స్థానిక అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ అధికారిని కలిసినట్టు మీడియాకు తెలిపారు.
రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం ఎర్రకుంట తండాకు చెందిన (లంబాడి) గిరిజన మైనర్ బాలికపై 13 సంవత్సరాల మైనర్ బాలికను నమ్మించి అత్యాచారం చేసీ, ఎవరికైనా చెప్తే చంపేస్తానని బెదిరించి గర్భం దాల్చే వరకు ప్రతిరోజు చిత్రహింసలకు గురిచేస్తూ అత్యాచారం చేసి అనంతరం కొత్తూరులోని శ్రీనివాస ప్రైవేటు దవాఖానలో ఐదు నెలల గర్భవతిని చేసి కడుపు తీయించిన చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుడుతున్న కూడా డబ్బుల ఆశతో ఆపరేషన్ చేసిన కొత్తూరుకు చెందిన నకిలీ డాక్టరు రంజిత్ పై కూడా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా అతని దవాఖానను సీజ్ చేయాలని, లంబాడి హక్కుల పోరాట సమితి డిమాండ్ చేస్తున్నది లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేస్తామని హెచ్చరిస్తున్నది. భారతదేశానికి స్వతంత్రం వచ్చి రేపటితో 78 సంవత్సరాలు సంబరాలు జరుగుతున్న సందర్భంగా గిరిజన మైనర్ బాలికలపై మహిళలపై అత్యాచారాల ఇంకా ఎన్ని రోజులు? ప్రభుత్వం ఉన్నట్టా ? లేనట్టా ? రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి వారిపైన ఎస్సీ ఎస్టీ ఆక్ట్ తోతోపాటు అత్యాచార నిరోధక చట్టం మరియు నిర్భయ చట్టం కింద కేసు నమోదు చేయాలని ప్రభుత్వం వెంటనే స్పందించాలని లంబాడకుల పోరాటం డిమాండ్, అత్యాచారం జరిగిన అమ్మాయిని పరామర్శించి షాపూర్ పోలీస్ స్టేషన్లో శంషాబాద్ ఏసీపీ అశోక్ కుమార్ ని కలిసి నిందితులు ఎవరైతే ఉన్నారో వారి పైన కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ తో పాటుగా ఫోక్సో యాక్ట్ కూడా బుక్ చేశామని ఏసిపి తెలియజేయడం జరిగిందనీ అదేవిధంగా వారిని అరెస్టు చేసీ కఠిన చర్య తీసుకోవాలని డిమాండ్ చేయడం జరిగిందన్నారు. లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమానికి సిద్ధం అవ్వాల్సి ఉంటుందని తెలియజేశారు.

# కళాశాల ముందు విద్యార్థి సంఘాలు ఆందోళన..

## దుండిగల్ ఐఏఆర్ఈ కళాశాలలో ఆందోళన చేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు..





ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం,దుండిగల్ మున్సిపాలిటీ లోని ఐఏఆర్ఈ,ఎంఎల్ఆర్ఐటిఎం కళాశాలలకు మేనేజ్మెంట్ కోటాలో రాష్ట్రం ప్రభుత్వం సీట్ల కేటాయింపులో కోత విధించడంతో వందల మంది విద్యార్థులు రోడ్డున పడ్డారంటూ విద్యార్థులకు బాసటగా విద్యార్థి సంఘాలు రెండవ రోజు ఆందోళనకు దిగారు,నిరసన కార్యక్రమంలో సుమారు 50 మందికి పైగా విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొనడంతో కళాశాల సిబ్బంది,నిరసనకారుల మధ్య తొపులాట జరిగింది,నిరసన కార్యక్రమంలో విద్యార్థులు గాని విద్యార్థుల తల్లిదండ్రులు లేకపోవడం గమనర్హం,సమాచారం అందుకున్న దుండిగల్ పోలీస్ లు నిరసన కారులను చెదరగొట్టడంతో పరిస్థితో అదుపులోకి వచ్చింది.పలు అనుమానాలు రేకెత్తించేలా విద్యార్థి సంఘాలు నిరసన..ఇంజనీరింగ్ కళాశాలలో వద్దకు చేరుకున్న రెండు విద్యార్థి సంఘాల బృందాలు మీరా మేమా అనేచందంలా ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటూ కళాశాలలో ఆందోళన చేపట్టారు.ఒకరు ఓయూ విద్యార్థి సంఘం బృందం అంటూ ఇంకొకరు మేము లోకల్ విద్యార్థి సంఘాల నేతలమంటూ గట్టిగట్టుగా నినాదాలు చేస్తూ కళాశాల వద్ద హంగామా సృష్టించారు,ఏమి జరుగుతుందో తెలియక దుండిగల్ పోలీస్ లు తలలు పట్టుకున్నారు,ఆందోళన ఎవరు చేస్తున్నారు ఎవరు చేయడం లేదో తెలియక సతమతమయ్యారు.ఇదంతా సామాన్య విద్యార్థులకు ఇబ్బందికరంగా మారడంతో కళాశాల యాజమాన్యం చేసేదేమీ లేక ఫ్యాకల్టీని, సిబ్బందిని వారి వారి విధులకు పంపించే ప్రయత్నం చేశారు,అక్కడే ఉన్న విద్యార్థులు,వారి తల్లిదండ్రులు విద్యార్థి సంఘాల నాయకులను పట్టించుకోలేదు అయినా విద్యార్థి సంఘాలు ఆందోళన చేపట్టడం పలు అనుమానాలకు తావిస్తుంది.



# తెలంగాణ రాష్ట్ర ఆశా కిరణం

## యువ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి..

### రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్..





ప్రజావినికిడి, (రాజేంద్రనగర్):ఆగస్టు 14:
తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికై పెట్టుబడుల సాధన పూర్తి చేసుకొని అమెరికా పర్యటన ముగించుకొని బుధవారం నాడు తెలంగాణ కు విచ్చేసిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి రాష్ట్ర ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు రాజీవ్ గాంధీ ఎయిర్పోర్ట్ లో తన నియోజకవర్గ నాయకులు,శ్రేణులతో కలిసి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సీఎం రేవంత్ రెడ్డికి స్వాగతం పలికారు.

# గురుభ్రమ్మనగర్ లో గోడ కూల్చివేత ఘటనపై సమగ్ర విచారణ చేపట్టాలి..

**. ఎస్సి,ఎస్టీ కమిషన్ ను కలిసిన ఛైర్మెన్ 18 బస్తీల సంక్షేమం అధ్యక్షుడు మామిడి నర్సింగరావు...**
**విచారణకు ఎస్సీఎస్టీ కమిషన్ ఆదేశం..**






**ప్రజావినికిడి,(ఖైరతాబాద్): ఆగస్టు14,**
జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధి నందగిరి హిల్స్ గురుభ్రమ్మనగర్ లో గోడ కూల్చివేత ఘటనపై సమగ్ర విచారణ చేపట్టాలని గురుబ్రహ్మ నగర్ బస్తీ వాసులు 18 బస్తీల సంక్షేమం అధ్యక్షుడు మామిడి నర్సింగరావు ఆధ్వర్యంలో తెలంగాణ ఎస్సి,ఎస్టీ కమిషన్ కార్యాలయంలో ఛైర్మెన్ బక్కి వెంకటయ్య ను కలిసి ఫిర్యాదు చేశారు. తమ బస్తీ లోకి వెళ్లకుండా అడ్డంగా గోడను నిర్మించారని దానిని తొలగించినందుకు తమపై మరియు ఖైరతాబాద్ ఎమ్మెల్యే పై అక్రమంగా కేసులు పెట్టారాని ఛైర్మెన్ కు వివరించారు.తమను కులం పేరుతో దూషించారని, దళితులమైన తాము అక్కడ నివాసం ఉండటం ఇష్టం లేక అక్కడి అగ్రకులాలకు చెందిన వాళ్ళు ఆ గోడను నిర్మించారని అన్నారు.ఈ ఘటనపై స్పందించిన ఎస్సి,ఎస్టీ కమిషన్ ఛైర్మెన్ సమగ్ర విచారణ జరిపి రిపోర్ట్ సమర్పించాలని హైదరాబాద్ పోలీస్ కమిషనర్,జిహెచ్ఎంసి కమిషనర్ లను ఆదేశించారు.కమీషన్ బాధితులకు అండగా ఉంటుందని,ఈ విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి తానే స్వయంగా ఆ ప్రాంతంలో పర్యటిస్తానన్నారు. గిరిజనులను, దళితులను కులం పేరుతో దూషించిన వారిపై ఎస్సి ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి,కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. వ్యక్తులు తమ బస్తీ లోకి రాకుండా గోడ నిర్మించారని,అడ్డుగా ఉందని గోడను కూల్చివేసామని బస్తీ వాసూలు తెలిపారు. హైడ్రా కమీషనర్ ఏవి రంగనాథం,వెస్ట్ జోన్ డీసీపీ విజయ్ కుమార్ లు తమపై అక్రమంగా కేసులు నమోదు చేసారని వారు ఆరోపించారు.తక్షణమే తమకు న్యాయం కావాలని వేడుకున్నారు.

# శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం..

**కృష్ణారెడ్డి అనే దుర్మార్గుడు బాలికపై పలుమార్లు అత్యాచారం..**
**కృష్ణ రెడ్డి పై శంషాబాద్ పోలీసులు ఫోక్సో యాక్ట్ కింద కేసు నమోదు..**



ప్రజావినికిడి, (శంషాబాద్):ఆగస్టు 14,
శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం జరిగింది. జూకల్ గ్రామానికి చెందిన కృష్ణారెడ్డి అనే దుర్మార్గుడు బాలికపై పలుమార్లు అత్యాచారానికి పాల్పడ్డాడు.ఈ క్రమంలో ఆ బాలిక గర్భం దాల్చడంతో కృష్ణారెడ్డి గుట్టు చప్పుడు కాకుండా కొత్తూరు లోని ఒక ప్రైవేటు హాస్పిటల్ లో గర్భస్రావం చేయించాడు. ఈ విషయం బయటకి పొక్కడంతో బాలిక తల్లిదండ్రులతో రాజీ ప్రయత్నం చేశాడు. బాలిక శీలానికి వెలకట్టాడు ఆ దుర్మార్గుడు బాలిక కుటుంబ సభ్యులు డబ్బుకు లొంగ కుండా పోలీసులను ఆశ్రయించారు. నిందితుడు కృష్ణ రెడ్డి పై శంషాబాద్ పోలీసులు ఫోక్సో యాక్ట్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. బాధిత బాలిక తన తండ్రితో పాటు నిందితుడి వ్యవసాయ క్షేత్రంలోకి పనికి వెళున్న క్రమంలో దుర్మార్గుడు బాలికపై కన్నేసి ఆ బాలికను బెదిరించి భయపెట్టి లొంగదీసుకుని పలుమార్లు హత్యాచారం చేశాడు. బాలిక గర్భం దాల్చడంతో ఆమె శరీరంలో మార్పులు రావడంతో తల్లిదండ్రులు ఆరా తీశారు.దీంతో జరిగిన ఘోరం తండ్రికి చెప్పింది.బాలిక ప్రాణానికి ముప్పు అని తెలిసి కూడా నిందితుడు ఐదో నెలలో గర్భస్రావం చేయించాడు.ఇట్టి ఘోరానికి పాల్పడిన కృష్ణారెడ్డి పై తగిన చర్యలు తీసుకుంటామని శంషాబాద్ పోలీసులు తెలియజేశారు. చట్టానికి వ్యతిరేకంగా అబార్షన్ చేసి ఈ దుర్మార్గానికి సహాయపడిన కీచక డాక్టర్ ను హాస్పటల్ యాజమాన్యంపై కూడా చర్యలు తీసుకుంటామని శంషాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ లో తెలియజేశారు.

# వివిఎస్ఎన్ బ్రదర్స్ ఆధ్వర్యంలో ఘనంగా ఫలహారం బండి ఊరేగింపు..





ప్రజావినికిడి,(కొత్తపేట):
కొత్తపేట డివిజన్ పరిధిలోని మోహన్ నగర్ లో విఎస్ఎన్ బ్రదర్స్ వగ్గుల సుందర్ నారాయణ, వగ్గుల సత్యనారాయణ, వగ్గుల శివ నారాయణ ఆధ్వర్యంలో బోనాల పండుగను పురస్కరించుకొని పలహారం బండి ఊరేగింపు ఆదివారం నాడు పోతరాజుల విన్యాసాలతో డీజే ఆట పాటలతో మహారాష్ట్ర బ్యాండ్, కేరళ బ్యాండ్, ప్యాడ్ బ్యాండ్ వాయిద్యాలతో ఎంతో సందడితో అంగరంగ వైభవంగా కనుల పండుగగా నిర్వహించారు. ఈ ఊరేగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీ ఈటల రాజేందర్, రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి, కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్, మనసురాబాద్ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి, ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యదర్శి చింతల సురేందర్ యాదవ్ తదితరులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,ఈ ఊరేగింపు కార్యక్రమానికి తమను ఆహ్వానించిన విఎస్ఎన్ బ్రదర్స్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిక ఈ బోనాల పండుగ అని, అది అయ్యాకే మిగతా పండుగలని నిర్వహించడం మన అనవాయతి అని అన్నారు.ఈ కార్యక్రమానికి రావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. వీరు ఇలాగే ప్రతి సంవత్సరం ఘనంగా బోనాల జాతరను, పలహారం బండి ఊరేగింపును నిర్వహించాలని ఆకాంక్షించారు. అమ్మవారి దయ వల్ల ప్రజలందరూ బాగుండాలని కోరారు. అనంతరం వగ్గుల సుందర్ నారాయణ మాట్లాడుతూ గత 20 ఏళ్ల నుండి ఇదేవిధంగా ఘనంగా బోనాల జాతరను,ఫలహారం బండి ఊరేగింపు కార్యక్రమాన్ని ఎంతో ఘనంగా నిర్వహిస్తున్నామన్నారుమా ఆహ్వానాన్ని మన్నించి ఈ ఊరేగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. చుట్టుప్రక్కల ఉన్న గ్రామ ప్రజలు అందరు బాగుండాలని సదుద్దేశంతో ప్రతి సంవత్సరం ఈ ఊరేగింపు కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు.తమ నివాసం నుండి పోచమ్మ ఆలయం వరకు ఈ పలహారం బండి ఊరేగింపు ఉంటుందన్నారు. అమ్మవారి ఆశీర్వాదాలు అందరి పై ఉండాలని ఎలాంటి కరువు కాటకాలు లేకుండా సకాలంలో వర్షాలు పడి అంతా సుభిక్షంగా ఉండి ప్రజలందరూ ఆయురారోగ్యాలతో జీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు,పార్టీ కార్యకర్తలు, బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, కాలనీవాసులు, పిల్లలు, పెద్దలు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం..

**బార్బర్ ను గొంతు కోసి హత్య చేసిన మరో బార్బర్..**
**ఇద్దరి మధ్య గొడవ హత్యకు దారి తీసిన వైనం..**




ప్రజావినికిడి, (రాజేంద్రనగర్): ఆగస్టు 15,
రంగారెడ్డి జిల్లా గండిపేట్ మండలంలోని నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం జరిగింది. పక్కపక్క ఇళ్లల్లో ఉంటున్న ఇద్దరు వ్యక్తుల మధ్య గొడవ జరిగింది.దీంతో ఒక వ్యక్తి మరొక వ్యక్తి గొంతు కోసి పరారయ్యాడు. పరారైన వ్యక్తిని నార్సింగి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వివరాల్లోకి వెళితే బార్బర్ వృత్తి చేసుకునే ఇద్దరు నార్సింగ్‌లోని పక్కపక్క ఇళ్లల్లో ఉంటున్నారు.ఇద్దరి మధ్య గొడవ రావడంతో రాజు (50) అనే బార్బర్‌ను మరో బార్బర్ అతి కిరాతకంగా గొంతు కోసి హత్య చేశాడు. అనంతరం నిందితుడు నేరుగా నార్సింగి పోలీస్ స్టేషన్‌కు వెళ్లి లొంగిపోయాడు. హుటా హుటిన ఘటన స్థలానికి పోలీసులు చేరుకొని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఉస్మానియా ఆసుపత్రికి తరలించి..కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.కుటుంబ కలహాలతో హత్య జరిగినట్లు ప్రాథమిక సమాచారంలో తెలిందని హత్య చేసిన వ్యక్తి రాజు బంధువుగా పోలీసులు గుర్తించారు. పూర్తి సమాచారం తెలియాల్సి ఉందని అన్నారు.

# లాలిత్యం ఆసుపత్రిని ప్రారంభించిన మధుయాష్కీగౌడ్..





ప్రజావినికిడి,(ఎల్బీనగర్):
వనస్థలిపురం సుష్మ చౌరస్తా ఇందిరానగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన లాలిత్యం ఆసుపత్రిని టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్,మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ బుధవారం రోజు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించినప్పుడే వారి ఆదరణ పొందగలరని.. ఆ దిశగా ఆసుపత్రి యాజమాన్యం, వైద్యులు కృషి చేయాలని సూచించారు. గర్భిణీలకు, చిన్నపిల్లల వైద్యానికి ప్రత్యేకతగా ఏర్పాటుచేసిన లలిత్యం ఆస్పత్రి అన్ని విధాలుగా సక్సెస్ కావాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామ్ రెడ్డి, కార్పొరేటర్లు దరిపల్లి రాజశేఖర్ రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, ఆసుపత్రి యాజమాన్యం డాక్టర్ వంశీ మోహన్, కొండోజు శ్రీనివాస్, మొరిశెట్టి సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



## ఎర్రకోట హామీలకు

# రెక్కలు రావాలి

హైదరాబాద్,ప్రజావినికిడి:




ఏటా స్వాతంత్ర్య దినోత్సవాన నేతలు గత స్మృతులను తలచుకుని....తమ ప్రభుత్వం బ్రహ్మాండంగా చేస్తున్నదని అందమైన మాటలు చెప్పడం చూస్తున్నాం. స్వాతంత్ర్య వేడుకల్లో ఆనాటి నేతలను స్మరించు కుంటున్నామే తప్ప వారి ఆశయాలను అమలు చేయడం లేదు. ఎర్రకోట వేదికగా ఏటా అందమైన అబద్దాల తో ప్రజలను వంచిస్తున్నారు. అందుకే దాదాపు 77 ఏళ్లు కావస్తున్నా సామాన్యుల జీవితాల్లో మార్పు గురించి మాత్రం ఆలోచించడం లేదు. తమ అధికారం నిలుపుకోవడమెలా అన్న కోణంలోనే పథకాలు, పందేరాలు సాగిస్తూ పాలన చేస్తున్నారు. అందుకే దేశం అధిక జనాభాకు తోడు అనేకానేక సమస్యలను మోయాల్సి వస్తోంది. ప్రజలు పన్నుల రూపంలో కడుతున్న డబ్బులతో నేతలు జల్సాలు చేస్తున్నారు. పేదవారి పేరు చెప్పి పథకాల పేరుతో పందేరాలు చేస్తున్నారు. ఇంతకుమించిన అభివృద్ధి జరగడం లేదు. పేదలు ఇంకా పేదలుగానే మగ్గుతున్నారు. పేదల పేరు చెప్పి ఇంకెన్నాళ్లు రాజకీయం చేస్తారన్నది చూడాలి. ప్రజలు గుడ్డిగా నమ్మిన నేతలు సైతం వారి గొంతు కోసేందుకు వెనకాడడం లేదు. అప్పులు చేసి దివాళా తీయిస్తున్నా..పరిష్కారం చూడడం లేదు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో గత పాలకులు కెసిఆర్, జగన్‌లు రాష్ట్రాలను దివాళా తీయించారు. ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణ ఏర్పడితే ఓ కుటుంబం రాజభోగా లు అనుభవించింది. ఎపిలో జగన్ కుటుంబం రాజకీయ భోగాలు అనుభవించింది. రాష్ట్ర విభజన పాపం కారణంగా రెండు రాష్ట్రాలు అప్పుల్లో కూరుకుని పోయి ఒకటి రెండు కుటుంబాలు బాగుపడ్డాయి. పదేళ్లుగా కేంద్రంలో మోడీ, అతని అనుయాయులు రాజ్యాధికారం అనుభవిస్తున్నారు. కరోనా తరవాత ప్రజల ఆర్థిక స్థితిగతులు అధ్వాన్నంగా మారినా పట్టింపు లేదు. తిండిగింజలు కొనడం గగనంగా మారింది. పప్పులు, ఉప్పుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. చమురు ధరలు ప్రజల చమురు వదిలిస్తున్నాయి. వివిధ రూపాల్లో పన్నులు పేద, మధ్య తరగతి ప్రజల నడ్డి విరుస్తున్నాయి. సామాన్యులు ఇల్లు కట్టుకునే లేదా కొనుక్కునే పరిస్థితులు లేకుండా చేశారు. ఇన్సూరెన్స్ చేసుకుందామనుకున్నా జిఎస్టీ కొరడాలు ఝులిఫిస్తున్నారు. ఇవన్నీ చర్చించడంలో విపక్షాలు విఫలం అవుతున్నాయి. డబ్బులు రాబట్టడమే లక్ష్యంగా కాబూలీవాలాను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తలపిస్తోంది. స్వాతంత్ర్యం వచ్చి వందేళ్ళు పూర్తయ్యే 2047 నాటికి మన దేశాన్ని సమగ్రంగా అభివృద్ధి చేసి ప్రపంచంలోని అభివృద్ధి చెందిన దేశాల జాబితాలో చేరుస్తామని మోడీ ప్రభుత్వం చేస్తున్న ప్రకటనల్లో డొల్లతనం తప్ప మరోటి కాదు.

గత పదేళ్లుగా చేసిన, చేస్తున్న నిర్వాకంతో ప్రజలు బతికి బట్ట కట్టడమే భారంగా మారుతోంది. వికసిత భారత్ పేరుతో ప్రజలను బురిడీ కొట్టించే ప్రయత్నాలు సాగుతున్నాయి. అభివృద్ధి చెందిన దేశం అంటే ప్రజలు తమంత తాముగా బతకగలగాలి. అందుకు అనువైన పరిస్థితులు కల్పించాలి. స్వయం ఉపాధి రంగాలు బలపడాలి. వ్యవసాయం బలోపేతం కావాలి. రైతులు ధీమాగా బతకగలగాలి. కానీ అలా జరగడం లేదు. దేశంలోని ప్రజల సగటు తలసరి ఆదాయాన్ని బట్టి అభివృద్ధి చెందిన, చెందుతున్న లేదా వెనుకబడిన దేశాలుగా అంతర్జాతీయ ఆర్థిక సంస్థలు లెక్కగడుతాయి. 15 వేల కోట్లు ఖర్చు పెట్టి పెళ్ళి చేసిన అంబానీ ఆస్తి, కనీసం పెళ్ళి చేసే ఆర్థిక స్థోమత లేక దాతలు ఇచ్చే ఉచిత తాళి కోసం ఎదురుచూసే పేదవాని ఆస్తి కలిపి సగటు ఆదాయాన్ని లెక్కిస్తారు. అంబానీ ఆస్తి నుండి పేదవానికి నయా పైసా రాకపోయినా, సగటు లెక్కల్లో మాత్రం ఇద్దరి ఆస్తి సమానమౌతుంది. ఇదే ఇంతకాలం మనం చేస్తున్న జిమ్మిక్కు లెక్కలు. పేదవాడికి ఇంకా ఉచిత బియ్యం సరఫరా చేయడమంటేనే పేదలు పేదలుగానే ఉన్నారని అర్థం చేసుకోవాలి. ఇళ్లు కొనుక్కోలేక పోతున్నారంటేనే దేశం అభివృద్ధి చెందడం లేదని అర్థం. మూడు కోట్ల ఇళ్లు కట్టిస్తామని మోడీ చేసిన ప్రకటన దేశ దౌర్భాగ్య పరిస్తితులను సూచిస్తోంది. ఉపాధి కోసం విదేశాలకు వెళుతున్నారంటేనే దేశంలో అవకాశాలు లేవని అర్థం. జిఎస్టీపై పార్లమెంటులో ప్రస్తావన వస్తే చర్చించలేని పెద్దలు పేదల గురించి, దేశం పురోగతి గురించి ఆలోచిస్తారంటే ఎలా నమ్మడం. వీరి చేతుల్లో ఉన్న పనులనే చేయడం లేదు. జిఎస్టీ ట్యాక్సులను తగ్గించలేని వారు, ఉపాధి కల్పనకు ఉన్న అవకాశాలను అందిపుచ్చుకోలేని వారు వ్యవసాయాన్ని అభివృద్ధి చేయాలనే ఆలోచన లేని వారు, నదీ జలాలలను సద్వినియోగం చేయాలనే పట్టుదల లేని వారు..దేశాన్ని అబివృద్ధి చేస్తామంటే నమ్మగలమా? దేశం అభివృద్ధి చెందాలంటే మానవ వనరులను ఉపయోగించుకోవాలి. వ్యవసాయిక దేశంగా ఉన్న మన దేశంలోని భూములను వినియోగంలోకి తీసుకుని రావాలి. నీరు సముద్రం పాలు కాకుండా వాడుకోగలగాలి. వ్యవసాయాధారిత పరిశ్రమలను ప్రోత్సహించాలి. రాజకీయ నాయకుల జీతభత్యాలు తొలుత తగ్గించాలి. పెట్టుబడులు పెరగాలి. తయారీ, సేవలు, ఎగుమతుల తయారీ రంగాలకు ప్రాధాన్యత ఇవ్వాలి. కొత్త సాంకేతిక పరిజ్ఞానం కోసం పరిశోధనలు చేయాలి. దేశ యువతకు ఉపాధి చూపించడానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి. ఈ దిశగా మన ఆర్థిక విధానాలు వుండాలి. అప్పుడే తయారీ రంగంతో పాటు, మౌళిక రంగాలు అంటే రైల్వే, రోడ్లు, గృహ వసతి, నీటి పారుదల, విద్యుత్, విద్య, వైద్య రంగాలతో పాటు వ్యవసాయాభివృద్ధికి పెట్టుబడులుగా పెరుగుతాయి. ఈ రంగాల్లో పెట్టుబడి ఖర్చులు ఎక్కువ,ఆదాయం తక్కువ. కావున, ప్రైవేట్ పెట్టుబడులు రావు. ప్రభుత్వ మే ఈ రంగాల్లో పెట్టుబడులు పెట్టాలి. కానీ 1991 తర్వాత అమలవుతున్న ప్రపంచీకరణ విధానాలు సరిగ్గా ఇందుకు విరుద్ధంగా వున్నాయి. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించడం, రైల్వే, రోడ్లు, విమానాశ్ర యాలు, ఓడరేవులు, బ్యాంకులు, ఇన్సూరెన్స్, టెలికం, విద్య, వైద్య రంగాలతో పాటు కీలకమైన వ్యవసా యాన్ని కార్పొరేట్ కంపెనీలకు అప్పగించే విధానాలను గత 25 సంవత్సరాలుగా పాలకులు అమలు చేస్తున్నారు. దీని ఫలితంగా దేశ ఆర్థిక పరిస్థితి దిగజారిపోయింది. మోడీ పాలనలో కేంద్ర ప్రభుత్వ అప్పు రూ.82 లక్షల కోట్లకు పెరిగింది. ఈ ఆర్థిక సంవత్సరానికి మరో రూ.12 లక్షల కోట్లు అప్పు చేయడానికి బడ్జెట్‌లో ప్రతిపాదనలు పెట్టారు. ఇలాంటి విధానాలు అవలంబించినంత కాలం దేశం వికసితం కాదు. అది సాధ్యంకాదు. ఇవన్నీ పాలకులకు తెలుసు. అందుకే అందమైన తీయటి మాటలతో ప్రజలను ఇంకా భ్రమల్లో ముంచుతున్నారు. ఏటా ఎర్రకోట సాక్షిగా అబద్దాలు చెబుతున్నారు. అభూత కల్పనలు సృష్టిస్తున్నారు. చిత్తశుద్దితో, నిజాయితీగా, దీక్షతో పనిచేస్తే భారత్ లాంటి దేశం అభివృద్ధికి ఓ ఐదు, పదేళ్ల సమయం చాలు. ఈ లక్ష్యం ఉన్న నేతలు వచ్చినప్పుడే దేశం పురోగమిస్తుంది. మాటల గారడీలు చేసేవారితో ఇది సాధ్యం కాదు

# నేడు రుణమాఫీ, సీతారామ

హైదరాబాద్,ఆగస్ట్ 14,ప్రజావినికిడి:
స్వా తంత్ర్య దినో త్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ రంగం రుణ బంధనాలను తెంచుకుని స్వేచ్ఛా వాయువులు పీల్చుకునే శుభఘడి యాలు మరి కొద్ది సేపట్లోనే ఆవిష్కృతం కాబోతున్నాయి. పంటల సాగుకోసం పెట్టుబడిగా బ్యాంకుల ద్వారా రుణా లు తీసుకున్న రైతులకు పెద్ద ఎత్తున ఊరట కలుగబోతోంది. చివరి విడుత రుణమాఫీతో మొత్తం 32.50లక్షల మంది రైతులకు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం రుణవిముక్తిని కల్పించబోతోంది. తెలంగా ణలోని లక్షలాది వ్యవసాయ కుంటుబాల్లో సం బరాలు అంబరాన్నంటబోతున్నాయి. అందు కు త గ్గట్టుగానే రాష్ట్రంలో మూడో విడత రుణ మాఫీ కో సం సర్కారు సిద్ధమైంది. అదే రోజు గో దావరిన దిపై చేపట్టిన సీతారామ ఎత్తిపోతల సా గునీటి ప థకానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రా రంభోత్స వం చేయనున్నారు. ఒకే రోజు వ్యవసా యరంగా నికి సంబంధించిన రెండు కీలక పథ కాలకు ఉమ్మడి ఖమ్మం జిల్లా వేదిక కాబోతోంది. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ఇప్పటికే లక్ష నుంచి లక్షన్నర రూపాయలలోపు రు ణమాఫీ చేసింది.ఈ నెల 15న మూడో విడతలో రూ.2 ల క్షల రుణమాఫీ చేసేందుకు ప్రభుత్వం సిద్ధం చేసింది. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గురువారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఖమ్మం జిల్లా వైరాలో జరిగే బహిరంగ సభలో మూడవ వి డత రుణమాఫీకి ప్రక్రియకు సం బంధించిన నిధు లు విడుదల చేయనున్నారు. ప్ర భుత్వం రైతులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుం టోంది. ఆగస్టు 15 లోగా రైతులకు ఏకకాలంలో రూ.2 లక్షల రుణ మాఫీ చేసి తీరుతామని ప్రకటిం చిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అంతకు నెల రోజుల ముందే ఈ పథకాన్ని అమలు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 32.50 లక్షల మంది రైతులను రుణ విముక్తులను చేసేం దుకు రూ.31 వేల కోట్ల రుణమాఫీకి ప్రభుత్వం నిధులు



కేటాయించి దేశంలోనే కొత్త రికార్డు నెలకొల్పింది. జులై 15వ తేదీన రుణమాఫీ జీవో జారీ చేసిన ప్రభుత్వం, మూడు రోజుల వ్యవధి లోనే రైతుల ఖాతాల్లో నిధులు జమ చేయటం మొదలు పెట్టింది. జులై 18వ తేదీన మొదటి విడతగా లక్ష రూపాయల స్లాబ్ వరకు రుణమున్న రైతు కుటుంబాలన్నింటికీ ఏకకాలంలో రుణమాఫీ చేసింది.11 లక్షల 14 వేల 412 మంది రైతులకు రూ.6034.97 కోట్లు విడుదల చేసింది. జులై 30వ తేదీన అసెంబ్లీ వేదికగా రెండో విడత రుణమాఫీ కార్యక్రమం అమలు చేసింది. 1 లక్ష నుంచి రూ.1.50 లక్షల వరకు రుణం కలిగి ఉన్న రైతు కుటుంబాలను రుణ విముక్తులను చేసింది. దాదాపు 6 లక్షల 40 వేల 823 మంది రైతుల ఖాతాల్లో రూ.6190.01 కోట్లు జమ చేసింది. కేవలం 12 రోజుల్లోనే దాదాపు 17.55 లక్షల రైతుల కుటుంబాలకు రూ.12 వేల కోట్లకుపైగా రుణమాఫీ నిధులు జమ చేయటం తెలంగాణ చరిత్రలో ఇదే మొదటిసారి. ఈ నేపథ్యంలో ఆగస్ట్ 15వ తేదీన స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మూడో విడత పంట రుణమాఫీకి రాష్ట్ర ప్రభుత్వం సన్నద్ధమైంది.

అమెరికా పర్యటన కార్యక్రమాన్ని విజయవంతంగా ముగించుకుని స్వేదేశానికి తిరిగి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తొలి ప్రభుత్వ కార్యక్రమంగా వ్యవసయారంగాన్నే ఎంచుకున్నారు.స్వాతంత్ర్యదినోత్సవ వేడుకల్లో భాగంగా గొల్కొండ కోటపైన జాతీయ జెండాను ఎగురవేసిన అనంతరం సిఎం నేరుగా ఖమ్మం జిల్లా పర్యటను ఎంచుకున్నారు. ఇక్కడ గోదావరి నదిపై నిర్మించిన సీతారామ ఎత్తిపోతల సాగునీటి పథకానికి సంబంధించిన మూడు మోటార్లను ప్రారంభించనున్నారు. అనతరం ఖమ్మం జిల్లా వైరాలో మధ్యాహ్నం రెండుగంటలకు జరిగే బహిరంగ సభలో పాల్గొననున్నారు. ఈ కార్యక్రమంలోనే వ్యవసాయరంగానికి సబంధించిన పంటల రుణాల మూడోవిడత మాఫీ ప్రక్రయిను చేపట్టనున్నారు. పంటల పెట్టుబడిగా బ్యాంకుల ద్వారా రూ.2లక్షల వరకూ రుణాలు పొందిన రైతులకు రుణాలు మాఫీ చేయనున్నారు. ఇందులో భాగంగా రూ.6వేలకోట్లు విడుదల చేసి వాటిని నేరుగా రైతుల బ్యాంకు ఖాతాలకు జమ చేసే ప్రక్రియకు శ్రీకారం చెట్టనున్నారు. దీంతో దేశ వ్యవసాయరంగం చరిత్రలోనే తెలంగాణ రాష్ట్రాన్ని రుణమాఫీలో మైలురాయిగా నిలపనున్నారు.

సీతారామ ఎత్తిపోతల పథకం ప్రారంభం ద్వారా 6.74లక్షల ఎకరాలకు సాగునీరందనుంది. ఇందులో కొత్తగా 3,28,853ఎకారాలతోపాటు 3,45,534ఎకరాలు స్థిరీకరణ జరగనుంది. ఈ పథకం ద్వారా భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాలు సశ్యశ్యామలం కానున్నాయి. కృష్ణానదీపరివాహక ప్రాంత పరిధిలో ఉన్న నాగార్జునసాగర్ ఎడమ కాలువ గ్యాప్ ఆయకట్టుకు నమ్మకంగా గోదావరి నదీజలాలు అందబోతున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సీతారామ పథకం ప్రారంభ సూచికగా గురువారం నాడు మూడు మోటార్లను ఆన్‌చేసి గోదావరి నీటిని కాల్వలకు లిఫ్ట్ చేయనున్నారు. దీంతో ఈ ప్రాజెక్టు తొలిదశగా రైతులకు పాక్షిక ప్రయోజనాలు అందించనుంది. ఈ పథకం కింద మిగిలిపోయిన అన్ని పనలు పూర్తి చేసి 2026ఆగష్ట్ నాటికి పూర్తి స్థాయిలో ఆయకట్టుకు సాగునీటిని అందించనున్నారు.


# రాష్ట్రం నుంచి రాజ్యసభకు అభిషేక్ సింఘ్వి



హైదరాబాద్,ఆగస్ట్ 14,ప్రజావినికిడి:
తెలంగాణ నుంచి రాజ్యసభ అభ్యర్థి గా అభిషేక్ మను సింఘ్విని కాంగ్రెస్ పార్టీ ఎంపిక చేసింది. ఈ మేరకు బుధవారం ఎఐసిసి ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ ప్రకటించా రు. కె.కేశవరావు రాజీనామాతో తెలంగాణలో రాజ్యసభ
స్థానం ఖాళీ అయిన విషయం తెలిసిందే. రాజ్యసభలోని 12 స్థానాల్లో ఉప ఎన్నికలకు రంగం సిద్ధమైంది. తెలంగాణ సహా తొమ్మిది రాష్ట్రాలకు చెందిన ఈ ఖాళీలకు సంబంధించి సెప్టెంబరు 3న ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల సంఘం (ఇసి) ఇప్పటికే షెడ్యూల్ విడుదల చేసింది. సార్వత్రిక ఎన్నికల్లో రాజ్యసభ సభ్యులు పీయూష్ గోయల్, సర్బానంద సోనోవాల్, జ్యోతిరాదిత్య సింధియా, కామఖ్య ప్రసాద్ తస(బిజెపి), మీసా భారతి (ఆర్‌జెడి), వివేక్ ఠాకుర్ (బిజెపి), దీపేంద్రసింగ్ హుడా (కాంగ్రెస్), ఉదయన్ రాజే భోస్లే (బిజెపి), కె.సి.వేణుగోపాల్ (కాంగ్రెస్), బిప్లబ్ కుమార్ దేబ్ (బిజెపి) లోక్‌సభకు ఎన్నికయ్యారు. వారి రాజీనామాలతో రాజ్యసభలో ఖాళీలు ఏర్పడ్డాయి. అలాగే తెలంగాణలో బిఆర్‌ఎస్ తరపున రాజ్యసభ సభ్యుడిగా ఉన్న కె.కేశవరావు రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరడంతోపాటు ఒడిశాలో బిజెడి ఎంపీ మమతా మొహంత తన పదవికి, పార్టీకి రాజీనామా చేయడంతో ఆ స్థానాలకూ ఉప ఎన్నికలు జరుగుతున్నాయి.రాజ్యసభ సభ్యుల ఎన్నికలకు కేంద్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేసింది. బుధవారం నుంచి నుంచి ఈ నెల 21వ తేదీ వరకు నామినేషన్ ప్రక్రియ కొనసాగనున్నట్లు ఇసి ప్రకటించింది. నామినేషన్ల ఉపసంహరణకు ఈ నెల 27 వరకు గడువు ఉంది. సెప్టెంబర్ 3న ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరగనుంది. అదే రోజు ఓట్ల లెక్కింపు.. ఫలితాలు ప్రకటించనున్నారు.

## యుఎన్‌ఒలో భారత శాశ్వత

# ప్రతినిధిగా తెలుగు తేజం




హైదరాబాద్,ఆగస్ట్ 14,ప్రజావినికిడి:
ప్రస్తుతం జర్మనీలో భారత రాయబారిగా సేవలు అందిస్తున్న పర్వతనేని హరీశ్ న్యూయార్క్‌లో ఐక్యరాజ్య సమితి (యుఎన్)కు తదుపరి భారత శాశ్వత ప్రతినిధిగా నియుక్తుడయ్యారు. సుమారు నాలుగు దశాబ్దాల పాటు విశిష్ట సేవలు అందించిన సీనియర్ దౌత్యవేత్త రుచిరా కాంభోజ్ జూన్‌లో పదవీ విరమణ చేసిన తరువాత ఈ నియామకం జరిగింది. 'ప్రస్తుతం జర్మనీలో భారత రాయబారిగా ఉన్న పర్వతనేని హరీశ్ న్యూయార్క్‌లో ఐక్యరాజ్య సమితికి భారత తదుపరి రాయబారి/ శాశ్వత ప్రతినిధిగా నియుక్తుడయ్యారు. ఆయన త్వరలో ఈ బాధ్యతలు చేపట్టవచ్చు' అని విదేశాంగ శాఖ (ఎంఇఎ) ఒక పత్రికా ప్రకటనలో తెలియజేసింది.

### ఎవరీ పర్వతనేని హరీశ్?

పర్వతనేని హరీశ్ తెలుగు వ్యక్తి. ఆయన హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్శిటీ ఇంజనీరింగ్ కాలేజ్‌లో చదివారు. మెకానికల్ ఇంజనీరింగ్ పట్టభద్రుడు అయిన హరీశ్ స్వర్ణ పతకం సాధించారు. అనంతరం ఆయన కోల్‌కతాలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్‌లో చదివారు. ఆయన పర్వతనేని నందితను పెళ్లి చేసుకున్నారు. ఆయనకు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. పర్వతనేని హరీశ్ 1990లో ఇండియన్ ఫారిన్ సర్వీస్ (ఐఎఫ్ఎస్)లో చేరారు. ఆయన 2021 నవంబర్ 6 నుంచి జర్మనీలో భారత రాయబారిగా పని చేస్తున్నారు. హరీశ్ అంతకు ముందు విదేశాంగ మంత్రిత్వశాఖలో ఆర్థిక సంబంధాల అదనపు కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తించారు.ఆ సమయంలో ఇతర దేశాలతో ద్వైపాక్షిక ఆర్థిక సంబంధాలు నెరపడంలో ఆయన మంచి పేరు సంపాదించారు, హరీశ్ అటుపిమ్మట మూడు దశాబ్దాలకు పైగా దౌత్యవేత్తగా కొనసాగారు. అరబిక్ నేర్చుకున్న హరీశ్ తూర్పు ఆసియాతో పలు దేశాల్లో రాయబారిగా, భారత ఉప రాష్ట్రపతికి సంయుక్త కార్యదర్శిగా కూడా పని చేశారు. 2012 నుంచి 2016 మార్చి వరకు హ్యూస్టన్‌లోని భారత కాన్సుల్ జనరల్‌గా ఆయన పని చేశారు. హరీశ్ 2016 ఏప్రిల్ నుంచి 2019 జూన్ వరకు వియత్నాంలో భారత రాయబారిగా వ్యవహరించారు.

## నేడు ఏపీలో అన్న క్యాంటీన్లు పునః ప్రారంభం





హైదరాబాద్ ,ఆగస్ట్ 14, ప్రజావినికిడి: పేదలకు పట్టెడన్నం పెట్టాలన్న స్వర్గీయ నందమూరి తారకరామారావు స్ఫూర్తిని కొనసాగిస్తూ గతంలో తెలుగుదేశం హయాంలో ఆంధ్ర ప్రదేశ్ లో అన్న క్యాంటీన్లను చంద్రబాబు ప్రారంభించారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వం వీటిని మూసివేసినా మళ్లీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో రాష్ట్రవ్యాప్తంగా ఇవాళ పునఃప్రారంభించనున్నారు. స్వాతంత్ర్య దినోత్సవ కానుకగా తొలిదశలో 100 అన్న క్యాంటీన్లు పేదలకు అంకితం చేయాలని ముఖ్యంత్రి చంద్రబాబు నిర్ణయించారు. ఈ క్రమంలోనే ఈరోజు కృష్ణా జిల్లా గుడివాడలో సీఎం చంద్రబాబు లాంఛనంగా అన్న క్యాంటీన్ ప్రారంభించనున్నారు.మరోవైపు రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 16న మంత్రులు, ఎమ్మెల్యేలు ఆయా జిల్లాల్లో అన్న క్యాంటీన్లు ప్రారంభించనున్నారు. ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజనం కేవలం 5 రూపాయలకే అందించనున్నారు. క్యాంటీన్ ఆవరణలోనూ ఫ్యాన్లు, టీవీ, శుద్ధి చేసిన నీరు అందుబాటులో ఉంటాయని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ముఖ్యంగా విజయవాడ, విశాఖ, గుంటూరు, తిరుపతి వంటి నగరాల్లో పనుల కోసం పల్లెల నుంచి వచ్చే కూలీలకు అన్నక్యాంటీన్లు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని చెప్పారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# ఆదిపురుష్ ఫెయిల్ కావడంతో ఏడ్చేశాను

నటి కృతి సనన్



రెబల్ స్టార్ ప్రభాస్, బాలీవుడ్ నటి కృతి సనన్ ప్రధాన పాత్రల్లో వచ్చిన చిత్రం ఆదిపురుష్ బాక్సాఫీస్ వద్ద అట్టర్‌ఫ్లాప్‌గా నిలిచింది. ఇక ప్రభాస్ రాధేశ్యామ్ తర్వాత మరో డిజాస్టర్‌ను తన ఖాతాలో వేసుకున్నాడు. అయితే ఈ సినిమా పరాజయంపై తాజాగా స్పందించింది నటి కృతి సనన్. ఆదిపురుష్ ఫ్లాప్ అయినప్పుడు నేను చాలా బాధపడ్డాను. మనం ప్రాణం పెట్టిన సినిమాలు పరాజయం అయితే తీవ్ర కుంగుబాటుకు లోనవుతాం. కొన్నిసార్లు ఏడ్చేస్తాం. అయితే ఈ తప్పు ఎక్కడ జరిగిందోనని ఆలోచిస్తాం. ఎదుటివారి విశ్వాసాలు, మనోభావాలను దెబ్బతీయడం అనేది మా లక్ష్యం కాదు. ప్రతి ప్రాజెక్ట్ వెనుక ఉద్దేశం పాజిటివ్‌గానే ఉంటుంది. అయితే అప్పుడప్పుడు అది కొందరికి నచ్చకపోవచ్చు. ఏది ఏమైనా ఈ అనుభవాల నుండి మనం చాలా నేర్చుకుంటాం. ఒక నటిగా నేను ఎప్పుడు పాజిటివ్‌గా ముందుకెళ్లాలి. తర్వాతి ప్రాజెక్ట్‌లపై దృష్టి పెట్టాలి. ఒక సినిమా హిట్ అవ్వడం అనేది చాలా అంశాల మీదా ఆధారపడి ఉంటుంది. అప్పటివరకు మన పనిని మనం 100 శాతం పూర్తి చేసుకుంటూ వెళ్లాలి అంటూ కృతి వెల్లడించింది.గతేడాది 'క్రూ', 'తేరీ బాతోన్ మే ఐసా ఉల్జా జియా' సినిమాలతో హిట్లు అందుకున్న ఈ భామ ప్రస్తుతం దోపట్టి అనే సినిమాలో నటిస్తుంది. బాలీవుడ్ నటి కాజోల్ దేవ్‌గణ్ నటిస్తున్న ఈ సినిమాకు శశాంక చతుర్వేది దర్శకత్వం వహిస్తున్నాడు.

# డబుల్ ఇస్మార్ట్ కోసం రామ్ ఫీట్లు





థియేటర్లలో మాస్ ప్రేక్షకులను ఇంప్రెస్ చేయాలంటే హీరో ఏదో ఒక రిస్కీ ఫీట్ చేయాల్సిందే. మూవీ లవర్స్ కోసం అలాంటి రిస్క్ చేసే యాక్టర్లలో ఒకడు రామ్ పోతినేని. పూరీజగన్నాథ్ దర్శకత్వంలో రామ్ నటించిన చిత్రం డబుల్ ఇస్మార్ట్ . బ్లాక్ బస్టర్ హిట్ ఇస్మార్ట్ శంకర్ సీక్వెల్ ప్రాజెక్ట్‌గా వస్తోన్న ఈ చిత్రంలో కావ్య థాపర్ హీరోయిన్‌గా నటిస్తోంది. డబుల్ ఇస్మార్ట్ ఆగస్టు 15న ప్రపంచవ్యాప్తంగా తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్‌లో భాగంగా పూరీ టీం ఏదో ఒక అప్‌డేట్‌తో అభిమానులు, సినీ జనాల్లో క్యూరియాసిటీ పెంచుతోంది. కాగా ఈ సినిమా కోసం బాలీ (ఇండోనేషియా)కి వెళ్లి తక్కువ టైంలో తప్పనిసరి పరిస్థితుల్లో 18 కిలోలు బరువు తగ్గానని చెప్పాడు రామ్. కాగా ఈ మూవీలో గన్స్, రౌడీలతో స్టైలిష్ యాక్షన్ పార్టు ఉండబోతున్నట్టు ఇప్పటివరకు వచ్చిన రషెస్ చెప్పకనే చెబుతున్నాయి. దీని కోసం రామ్ ప్రాక్టీస్ సెషన్‌లో పాల్గొన్నాడు. డబుల్ ఇస్మార్ట్ బీటీఎస్ స్టిల్స్ చూస్తే ఈ విషయం మీకే అర్థమవుతుంది. ఈ మూవీని నైజాంలో ప్రైమ్ షో ఫిలిమ్స్ విడుదల చేస్తుండగా.. తమిళనాడులో పాపులర్ ఫిలిం డిస్టిబ్యూషన్ కంపెనీ శక్తి ఫిలిం ఫ్యాక్టరీ విడుదల చేస్తోంది. ఇప్పటికే ధిమాక్కిరికిరి డబుల్ ఇస్మార్ట్ టీజర్, ట్రైలర్ నెట్టింట టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తూ సినిమాపై అంచనాలు పెంచేస్తున్నాయి. ఈ మూవీలో బాలీవుడ్ నటుడు సంజయ్ దత్ విలన్‌గా నటిస్తున్నాడు. పూరీ కనెక్ట్స్ బ్యానర్ తెరకెక్కిస్తోన్న ఈ మూవీ ఆడియో హక్కులను పాపులర్ మ్యూజిక్ లేబుల్ ఆదిత్య మ్యూజిక్ సొంతం చేసుకుంది.

# ఆ హీరో కథ అటు ఇటు తిరిగి నితిన్ వద్దకు..



యంగ్ హీరో నితిన్ ప్రస్తుతం వెంకి కుడుముల దర్శకత్వంలో రాబిన్ హుడ్ మూవీ చేస్తున్నారు. డిసెంబర్ 20న ఈ చిత్రం రిలీజ్ కాబోతోంది. అవుట్ అండ్ అవుట్ ఎంటర్టైనర్ గా ఈ చిత్రం తెరకెక్కుతోంది. దీంతో పాటు వేణు శ్రీరామ్ దర్శకత్వంలో నితిన్ తమ్ముడు మూవీ చేస్తున్నారు. దిల్ రాజు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. 2025 ఆరంభంలో ఈ సినిమా రిలీజ్ అయ్యే అవకాశం ఉందంట.దీని తర్వాత నితిన్ మూవీ ఎవరితో ఉంటుంది అనే విషయంలో రకరకాల పేర్లు ఇండస్ట్రీలో వినిపించాయి. బలగం సినిమాతో దర్శకుడిగా సూపర్ సక్సెస్ అందుకున్న కమెడియన్ వేణు తన సెకండ్ ప్రాజెక్ట్ కోసం హీరోల వేటలో ఉన్నారు. ఈ సినిమాని నితిన్ తో చేసే అవకాశం ఉందనే టాక్ వినిపిస్తోంది. నిజానికి ఈ ప్రాజెక్ట్ కోసం ముందుగా వేణు నాచురల్ స్టార్ నానిని కలిశారు.నాని సరిపోదా శనివారం రిలీజ్ తర్వాత శ్రీకాంత్ ఓదేల దర్శకత్వంలో ఒక సినిమా చేయబోతున్నారు. అలాగే హిట్ 3 సినిమా స్క్రిప్ట్ వర్క్ జరుగుతోందంట. దీంతో పాటు సుజిత్ దర్శకత్వంలో ఒక మూవీ ఫిక్స్ అయ్యింది. ఈ చిత్రాలు అన్ని ఒకదాని తర్వాత ఒకటి చేసుకుంటూ వెళ్లాల్సి ఉంది. దీంతో డేట్స్ అడ్జస్ట్ చేయలేనని వేణుతో చేయాల్సిన సినిమాని నాని రిజక్ట్ చేశారు. నెక్ట్స్ విశ్వక్ సేన్ తో ఈ సినిమాని తెరకెక్కించాలని వేణు భావించారు.అయితే విశ్వక్ సేన్ కూడా మెకానిక్ రాకీ తర్వాత మరో మూడు సినిమాలు బ్యాక్ టూ బ్యాక్ లైన్ లో పెట్టారు. వీటిని కంప్లీట్ చేసాక కృష్ణ చైతన్య దర్శకత్వంలో మరో సినిమా చేయాల్సి ఉందంట. వీటిని కంప్లీట్ చేస్తేగాని వేణుకి విశ్వక్ సేన్ డేట్స్ ఇవ్వలేని పరిస్థితి నెలకొంది. అయితే నితిన్ తమ్ముడు ఈ ఏడాదిలోనే పూర్తి కానుందని తెలుస్తోంది. తరువాత ఆయన చేతిలో పెద్ద ప్రాజెక్ట్స్ ఏవీ లేవు కాబట్టి బలగం వేణు చిత్రాన్ని స్టార్ట్ చేసే ఛాన్స్ ఉండనే మాట వినిపిస్తోంది.ఈ సినిమాని కూడా దిల్ రాజు నిర్మించబోతున్నారని తెలుస్తోంది. అయితే వేణు ఈ సారి బలగం లాంటి కంటెంట్ బేస్డ్ మూవీ కాకుండా కమర్షియల్ యాక్షన్ జోనర్ లో కథని సిద్ధం చేసుకున్నారంట. నితిన్ కూడా మంచి యాక్షన్ కథలతో సక్సెస్ అందుకోవాలని అనుకుంటున్నాడు. ఇప్పటి వరకు అతనికి ఎంటర్టైన్మెంట్ కథల ద్వారానే సక్సెస్ వచ్చాయి. ఒక్క మాస్ బొమ్మ పడితే ఇమేజ్, మార్కెట్ కూడా పెరిగే ఛాన్స్ ఉందని నితిన్ భావిస్తున్నారని టాక్ వినిపిస్తోంది. అందుకే వేణు కథకి ఒకే చెప్పే ఛాన్స్ ఉందనే ప్రచారం నడుస్తోంది.

# స్నేహానికి ప్రాణమిచ్చే వ్యక్తి అల్లు అర్జున్

## ఆయ్' ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో బన్నీ వాసు భావోద్వేగం



స్నేహితుడికి అవసరం ఉందంటే ఎలాంటి పరిస్థితుల్లోనైనా అల్లు అర్జున్ అండగా ఉంటారని నిర్మాత బన్నీ వాసు అన్నారు. 'ఆయ్' ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో ఆయన మాట్లాడుతూ భావోద్వేగానికి గురయ్యారు. అల్లు అర్జున్‌తో తనకున్న స్నేహాన్ని గుర్తుచేసుకున్నారు. 'నాకు కష్టం వచ్చిందంటే ఇద్దరు వ్యక్తులు ఎప్పుడూ మందుంటారు. వాళ్లలో ఒకరు మా అమ్మ అయితే.. రెండో వ్యక్తి నా స్నేహితుడు అల్లు అర్జున్. 'ఆయ్' సినిమా ప్రచారం సరిగ్గా జరగడంలేదని.. బన్నీని పోస్ట్ పెట్టమని అడగాలని మా టీమ్ వాళ్లు కోరారు. కానీ, నేను ఆయన్ను అడగలేదు. నేను సమాచారం ఇవ్వకుండానే ఆయనే తన ఎక్స్‌లో ఈ చిత్రం గురించి పోస్ట్ చేశారు. నాకు అవసరం ఉన్న ప్రతిసారి ఆయన ముందుండి నడిపిస్తారు. ఒక స్నేహితుడికి కష్టమొస్తే.. తనకు ఎలా సపోర్ట్ చేయాలని తెలిసిన ఏకైక వ్యక్తి నా దృష్టిలో అల్లు అర్జునే. 20 ఏళ్ల క్రితం నేను గీతా ఆర్ట్స్ నుంచి వెళ్లిపోవాల్సిన సంఘటన ఎదురైంది. ఆరోజు బన్నీ నాకు సపోర్ట్ చేయడం కోసం వాళ్ల నాన్నను కూడా ఎదిరించారు. అప్పుడు ఆయన సపోర్ట్ చేయకపోతే ఈరోజు నేను ఈ స్థానంలో ఉండేవాడిని కాదు. తన స్నేహితుల్లో ఎవరికి అవసరం వచ్చినా ఎలాంటి పరిస్థితుల్లో ఉన్నా బన్నీ సపోర్ట్ చేస్తాడు. మంచి వ్యక్తి' అంటూ తమ స్నేహాన్ని గుర్తుచేసుకున్నారు. 'సినిమాలకు సంబంధించిన విషయాలను సినిమా వరకు మాత్రమే ఆలోచించగల హీరో ఎన్టీఆర్. 'ఆయ్' ట్రైలర్‌ను పిఠాపురంలో చేయాలని నాకు అనిపించినప్పుడు ఎన్టీఆర్‌కు ఈ సమాచారాన్ని అందించాం. నిర్మాతకు ఉపయోగ పడుతుందంటే మిగతా విషయాలేవీ పట్టించుకోవద్దు అని చెప్పారు. ఈ విషయంలో ఆయనకు కృతజ్ఞతలు చెప్పాలి. నేను మొదటి నుంచి పవన్ కల్యాణ్ అభిమానిని. ఈరోజు ఆయనతో పాటు పొలిటికల్ జర్నీలో ఉంటున్నానంటే నా అదృష్టమని చెప్పాలి' అంటూ బన్నీ వాసు భావోద్వేగానికి గురయ్యారు. ఎన్టీఆర్ బావ మరిది నార్నే నితిన్ హీరోగా తెరకెక్కిన చిత్రం 'ఆయ్' ... మేం ఫ్రెండ్సుండి అనేది ఉపశీర్షిక. నయన్ సారిక హీరోయిన్. అంజి కె.మణిపుత్ర దర్శకత్వం వహించిన ఈ సినిమా ఈ నెల 15న ప్రేక్షకుల ముందుకు రానుంది.

# ప్రభాస్ సినిమాలో నేను లేను



## అభిమానులకు షాకిచ్చిన మృణాల్ ఠాకూర్

వరుస విజయాలతో జోష్ మీదున్నారు ప్రభాస్. ఆయన హీరోగా హను రాఘవపూడి దర్శకత్వంలో ఓ చిత్రం తెరకెక్కనున్న విషయం తెలిసిందే. ఈ చిత్రంలో ప్రభాస్ సరసన 'సీతారామం' బ్యూటీ మృణాల్ నటించనున్నట్లు కొన్ని రోజులుగా వార్తలు వినిపిస్తున్నాయి. తాజాగా వీటిపై ఆమె స్పందించారు. ప్రభాస్‌తో మృణాల్ ఉన్న ఫొటోను ఇన్‌స్టాలో ఓ నెటిజన్ పోస్ట్ చేశారు. 'ఇది హను రాఘవపూడి చిత్రం ఫస్ట్‌లుక్' అని ఆ ఫొటోకు క్యాప్షన్ పెట్టారు. ఈ పోస్ట్‌పై మృణాల్ స్పందించారు. 'మీ ఊహాగానాలకు ఫుల్‌స్టాప్ పెడుతున్నందుకు క్షమించండి. నేను ఈ ప్రాజెక్ట్‌లో లేను' అని కామెంట్ చేశారు. దీంతో రూమర్‌కు చెక్ పడింది. మరి ఇందులో ప్రభాస్ సరసన ఎవరు కనిపిస్తారో అనే చర్చ మరోసారి మొదలైంది. హను రాఘవపూడి దర్శకత్వంలో ప్రభాస్ హీరోగా ఓ పీరియాడికల్ డ్రామాగా ఈ చిత్రం రానుంది. దీనికి సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. పాన్ ఇండియా స్థాయిలో ఇది తెరకెక్కనుంది. తాజాగా దీనికి సంబంధించిన టైటిల్ కూడా సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ చిత్రానికి 'ఫౌజీ' అనే పేరును పరిశీలిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ సినిమాకు సంబంధించిన అధికారిక ప్రకటన ఆగస్టు 17న రానున్నట్లు తెలుస్తోంది.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613